ప్రజాశక్తి

సోమవారం 30 జనవరి 2023 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

హమీద్ సిద్ధి కోసం గాలిస్తున్న మెరైన్ పోలీసులు, మత్స్యకారులు, ఇన్‌సెట్లో హమీద్ సిద్ధి (ఫైల్)

పాకల తీరంలో

అన్నాచెల్లెలు గల్లంతు

- బంధువులతో కలిసి సముద్రస్నానానికి వెళ్లిన విద్యార్థులు
- చెల్లిని కాపాడిన మత్స్యకారులు..
- అన్న కోసం తీవ్రంగా గాలింపు

ప్రజాశక్తి-శింగరాయకొండ

బంధువులు రావడంతో పాటు ఆదివారం కావడంతో వారితో కలిసి సరదా సముద్రానికి వెళ్లిన అన్నాచెల్లెలు గల్లంతైన ఘటన ఆదివారం శింగరాయకొండ మండలం, పాకల సముద్రతీరంలో జరిగింది. చెల్లెలిని మెరైన్ పోలీసులు, స్థానిక మత్స్యకారులు కాపాడారు. అన్న కోసం మెరైన్ పోలీసులు, మత్స్యకారులు గాలిస్తున్నారు.

ఉత్తరప్రదేశ్‌కు చెందిన అబ్దుల్ హమీద్

ఆసుపత్రిలో ఉన్న అమల్

సిద్దిక్ 18 సంవత్సరాల క్రితమే శింగరాయ కొండ మండలం, సోమరాజుపల్లి పంచాయతీ లోని పకీరుపాలెంకు వచ్చి.. ▶ 2లో

వేసవికి ముందే వలసలు

- పల్నాడు, గుంటూరుకు వలసబాట పట్టిన కూలీలు
- సామగ్రితో సహా కుటుంబాల తరలింపు
- ముగిసిన రబీ సీజన్ ఓ కారణం
- ధీమానివ్వని ఉపాధి హామీ చట్టం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో ఉపాధి లేక, రబీ సీజన్ ముగియడంతో గ్రామాల్లో ఎలాంటి పనులు లేకుండా పోయాయి. వేసవికి ముందే గ్రామాలన్నీ వలసబాట పట్టాయి. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పనులు ఆశించిన స్థాయిలో చేపట్టలేదు. ఒకవేళ కొన్ని ప్రాంతాల్లో ఉపాధి పనులు చేపట్టినా ఆశించిన స్థాయిలో కూలి రాకపోవడం, పని చేసినా బకాయిలు చెల్లించకపోవడంతో పల్నాడు, గుంటూరు జిల్లాలకు వలస వెళ్తున్నారు. రానున్న రోజుల్లో ఈ సంఖ్య మరింత రెట్టింపయ్యే అవకాశం లేకపోలేదని తెలుస్తోంది.

ప్రకాశం జిల్లాలో పశ్చిమ ప్రాంతంలో గల యర్రగొండపాలెం నియోజకవర్గంలో యర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం, దోర్నాల, పెద్దారవీడు మండలాలు ఉన్నాయి. 2.43 లక్షల జనాభా కలిగి ఉన్నారు. యర్రగొండపాలెం మండలంలో 19 వేలు, త్రిపురాంతకం మండలంలో 19 వేలు, పుల్లలచెరువు మండలంలో 13 వేలు, పెద్దారవీడు మండలంలో 12 వేలు, దోర్నాల మండలంలో 11 వేలు చొప్పున జాబ్‌కార్డులు ఉన్నాయి. ఈ జాబ్ కార్డుల ద్వారా 1.40 లక్షల మంది ఉపాధి కూలీలున్నారు. వలసల నివారణకు ఉపాధి హామీ చట్టం అమలవుతున్నది. ఈ కరువు మండలాలను గుర్తించి పనులు కల్పించాల్సిన అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టడంలేదని పలువురు కూలీలు ఆరోపిస్తున్నారు. గతంలో చట్టంలో 90 శాతం నిధులు కూలీలకు, 10 శాతం నిధులు మెటీరియల్ కోసం ఖర్చు చేయాలని నిబంధనలు చేసింది. కాలక్రమేణా కేంద్ర ప్రభుత్వం దశల వారీగా ఆ నిధులు శాతాన్ని తగ్గిస్తూ వచ్చింది. కేంద్రం ఉపాధి కూలీలను పక్కనబెట్టి సచివాలయాలు, సీసీ రోడ్లు, ఇతర పనులకు నిధులు మళ్లించి కూలీలకు పనులు లేకుండా చేస్తోందని పలువురు కూలీలు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం నియోజకవర్గం మొత్తం మీద రోజువారీగా ఐదు వేల మంది కూలీలకు పనులు కల్పించచమే గగనంగా మారింది.

యంత్రాలతో పనులు..

వ్యవసాయ రంగం పనులను యంత్రాల సాయంతో తక్కువ సమయంలో ఎక్కువ పని

వలస వెళుతున్న కష్టజీవులు

చేస్తున్నారు. కూలీలకు చాలా వరకు పని తగ్గిపోయింది. కూలీలకు గ్రామాల్లో శాశ్వత పనులు గుర్తించి పనులు కల్పించాల్సిన పాలకులు, అధికారులు ఆశించిన స్థాయిలో పనులు కల్పించడం లేదని విమర్శలు వస్తున్నాయి. చేసేది లేక కూలీలు ఇతర పనులకెళ్తున్నారు. ఇప్పటికే రబీ సీజన్ ముగియడంతో గ్రామాల్లో పనులు లేకుండా పోయాయి. చేసేది లేక ప్రజలు వలస బాట పడుతున్నారు. పల్నాడు, గుంటూరు ప్రాంతాలకు తరలి వెళ్తున్నారు.

తప్పని కూలీల వలసలు..

యర్రగొండపాలెం నియోజకవర్గంలోని యర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం, దోర్నాల, పెద్దారవీడు మండలాలకు చెందిన వేలాది మంది కూలీలు పల్నాడు జిల్లా వెల్లుర్తి, దుర్గి, గురజాల, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గుంటూరు జిల్లాలోని పలు ప్రాంతాలకు వలస బాట పట్టారు. గ్రామాల్లో వ్యవసాయ, ఉపాధి పనులు ▶ 2లో

ప్రత్యేక హోదా వచ్చే వరకు

పోరాటం ఆగదు..

- ప్రత్యేక హోదా సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు చలసాని శ్రీనివాసరావు
- బాపట్లకు చేరిన సమరయాత్ర

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా, రేపల్లె

ప్రత్యేక హోదా వచ్చే వరకు పోరాడాలని ప్రత్యేక హోదా సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు చలసాని శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ప్రత్యేక హోదా సాధన సమితి, విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో సమర యాత్ర పేరుతో హిందూపురం నుండి ఇచ్చాపురం వరకు తలపెట్టిన బస్సు యాత్ర ఆదివారం బాపట్ల, రేపల్లె పట్టణాలకు వచ్చింది. బాపట్లకు వచ్చిన సందర్భంగా అంబేద్కర్ విగ్రహం నుంచి ర్యాలీ నిర్వహించారు. పాత బస్టాండ్ వద్ద సభ నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆర్య అధ్యక్షతన జరిగిన సభలో చలసాని శ్రీనివాసరావు మాట్లాడారు. ప్రత్యేక హోదా కోసం పోరాడాల్సింది విద్యార్థులు, యువకులే అన్నారు. హెూదా రాకపోవడం వల్ల రాష్ట్రం పూర్తిగా నష్టపోతోందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక హో ఇస్తామని తెలుగు ప్రజలను మోసం చేసిందన్నారు. తిరుపతి వెంకన్న సాక్షిగా ప్రధానమంత్రి మోడీ హామీ

సమరయాత్రకు స్వాగతం పలుకుతున్న నాయకులు

ఇచ్చి మాట తప్పారని చెప్పారు. విభజన సందర్భంగా ఇచ్చిన హామీలు జరిపి వుంటే రాష్ట్రంలోకి ఉన్నత విద్యా సంస్థలు, పరిశ్రమలు వచ్చి ఉద్యోగాలు వచ్చేవన్నారు. యాత్రకు మద్దతు తెలిపిన సిపిఎం రాష్ట్ర నాయకులు డి.రమాదేవి మాట్లాడుతూ ప్రత్యేక హోదా వస్తే విద్యార్థులకు, యువకులకే ఎక్కువ ఉపయోగమన్నారు. కానీ రాష్ట్రంలోని ప్రధాన పార్టీలన్నీ దీని గురించి మాట్లాడటం లేదన్నారు. ప్రత్యేక హోదా అడగకపోగా రాష్ట్ర ప్రజలు పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కును అమ్మాలని చూస్తుంటే.. పోరాడాల్సింది పోయి కేంద్రం ప్రభుత్వం ముందు సాగిలపడుతున్నారని చెప్పారు. ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జాన్సన్‌బాబు మాట్లాడుతూ రాష్ట్ర విభజన సందర్భంగా రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఐదు సంవత్సరాలు కాదు.. పది సంవత్సరాలు కావాలని చెప్పిన బిజెపి అధికారంలోకి వచ్చాక రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిందన్నారు. గత ఎనిమిది సంవత్సరాలుగా విభజన సందర్భంగా ఇచ్చిన హామీలయిన కడప ఉక్కు, రాజధాని నిర్మాణానికి నిధులు, పోలవరం నిర్మాణానికి నిధులు, విశాఖ రైల్వే జోన్ తదితర అంశాలు ఏ ఒక్కటీ ముందుకు పోలేదన్నారు. అన్ని విధాలుగా మోసం చేసిన కేంద్రంపై పోరాడాల్సిన అధికార, ప్రతిపక్ష ▶ 2లో

చిరు దుకాణంలో టీ తాగి..

రైతుల సమస్యలు తెలుసుకొని..

- అన్నదాతలతో మమేకమైన ప్రకాశం, బాపట్ల కలెక్టర్లు
- కుటుంబసభ్యులతో కలిసి పంటల పరిశీలన

దుకాణంలో టీ తాగుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్, ఆయన సతీమణి అయిన బాపట్ల జిల్లా కలెక్టర్ విజయకష్ణన్ ఆదివారం నాగులుప్పలపాడులో పర్యటించారు. కుటుంబసభ్యులతో కలిసి సాదాసీదాగా ఓ చిరు దుకాణంలో టీ తాగారు. రైతులతో మమేకమై మండలంలో సాగు చేస్తున్న పంటల స్థితిగతుల గురించి ఆరా తీశారు. గంటన్నరకు పైగా ఇక్కడే ఉండి రైతులతో గడిపారు. ఈ సందర్భంగా ముఖ్యంగా పొగాకు పంట సాగు విధానం, క్యూరింగ్, గ్రేడింగ్ తదితర అంశాలను రైతులను అడిగి

పొగాకు బ్యార్నీని పరిశీలిస్తున్న కలెక్టర్లు

తెలుసుకున్నారు. పొగాకు బ్యారన్లను ఆసక్తిగా పరిశీలించారు. మిరప, శనగ, కంది, మినుము పంటలను కూడా వారు పరిశీలించి రైతులతో మాట్లాడారు. సాగు విధానం, తెగులు గురించి రైతులు చెప్పగా, శాస్త్రవేత్తల సలహాలతో తగు మోతాదులో రసాయనాలు వినియోగించాలని కలెక్టర్ దినేష్‌కుమార్ సూచించారు. పంటలకు గిట్టుబాటు ధరలు, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు తదితర విషయాలపైనా రైతులతో ఆయన మాట్లాడారు. రైతులకు విరివిగా బ్యాంకులు రుణాలు ఇచ్చేలా చర్యలు చేపట్టామని కలెక్టర్ చెప్పారు. గుండ్లకమ్మ నుంచి నీరు పూర్తిస్థాయిలో విడుదలయితే తమకు ఇబ్బంది ఉండదని రైతులు చెప్పగా, ఈ విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పంటలకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా పూర్తిస్థాయిలో నీరు సరఫరా చేస్తామని కలెక్టర్ భరోసా ఇచ్చారు.

వేసవికి ముందే వలసలు

(మొదటిపేజీ తరువాయి)

లేక మిరప తోటలు, పత్తి పంటలు, వరి కోట పనులు చేసేందుకు వెళ్తున్నారు. మరికొందరు ముంబాయి, బళ్లారి, హైదరాబాద్ వంటి ప్రధాన నగరాల్లో తాపీ మేస్త్రీ, ఇతర కూలీ పనులు చేసేందుకు వెళ్తున్నారు. ఇప్పటికే సుమారుగా 15 వేల మందికి పైగా వలస బాట పట్టారు. వీరికి ఉపాధి పనులు కల్పించి వలసలు నివారించాల్సిన అధికారులు నిద్రావస్థను వీడడం లేదనే విమర్శలున్నాయి. కూలీలు మూడు నెలల పాటు అంటే ఏప్రిల్ వరకు పనులు చేసుకుని మే లో తిరిగి స్వగ్రామాలకు వస్తారు. చదువుల బడిలో అక్షరాలు దిద్దాల్సిన చిట్టి చేతులు తల్లిదండ్రులతో పాటు మిరప కాయలు తెంచుతున్నాయి. విద్యాభ్యాసం వదిలి బాల కార్మికుల అవతార మెత్తుతున్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గం నుంచి సుమారు 800 మంది విద్యార్థులు వలస వెళ్లారని సమాచారం తెలిపింది.

వలసలే జీవనాధారం

జినుకూటి రాజీవ్ గాంధీ, ఉపాధి కూలీ, నాయుడుపాలెం, పుల్లలచెరువు మండలం

యర్రగొండపాలెం నియోజకవర్గంలో వలసలపైనే ఆధార పడాల్సి వస్తోంది. సాగునీటి వనరులు లేవు. వర్షాధారం పైనే వ్యవసాయం చేయాల్సి వస్తోంది. దీంతో రైతులు తీవ్ర నష్టాల పాలవుతున్నారు. ఉపాధి పనులు కూడా అంతంత మాత్రంగానే కల్పిస్తున్నారు. గత్యంతరం లేక వలసబాట పట్టాల్సి వస్తోంది. యర్రగొండపాలెం దళిత నియోజకవర్గం అయినందున ప్రత్యేక ఉపాధి హామీ పనులు కల్పిస్తే వలసలు వెళ్లకుండా ఇంటి పట్టునే ఉంటాం. ప్రత్యేక ఉపాధి హామీ పనులు కల్పించి ఆదుకోవాలి.

వలసలు నివారించాలి

టంగుటూరి సత్యనారాయణ, సిపిఎం కార్యదర్శి, యర్రగొండపాలెం

యర్రగొండపాలెం నియోజకవర్గంలో వలసలు నివారణకు చర్యలు తీసుకోవాల్సిన పాలకులు, అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదు. యంత్రాలతో కూలీలకు పనులు లేకుండా పోయింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ చట్టానికి కేటాయించిన నిధులను దారి మళ్లించి ఇతర పనులకు వినియోగించుకుంటున్నాయి. అలాగే కూలీలకు పని దినాల సంఖ్య కూడా తగ్గింది. దాదాపు 70-80 రోజులకు మించి ఉండడంలేదు. దీంతో ప్రజలు గత్యంతరం లేక వలసబాట పడుతున్నారు.

వలసలు నివారణకు చర్యలు

కందుకూరు నాగేశ్వరరావు, ఉపాధి ఏపీవో, యర్రగొండపాలెం

వలసల నివారణకు చర్యలు తీసుకుంటున్నాం. ప్రతి ఒక్కరికీ పనులు కల్పించేలా ప్రణాళికలను సిద్ధం చేస్తున్నాం. ఇప్పటికే సిబ్బందికి పనులు కల్పించేలా ఆదేశాలిచ్చాం. కూలీలకు డిసెంబర్ వరకు చెల్లించాల్సిన డబ్బులు కూడా చెల్లించాం. ఉపాధి పనులు సద్వినియోగం చేసుకొని వలసలు వెళ్లకుండా ఇంటి పట్టునే ఉండాలి.

పోరాటం ఆగదు..

(మొదటిపేజీ తరువాయి)

పార్టీలు వారి స్వలాభాలు కోసం రాష్ట్రాన్ని అభివద్ధికి దూరం చేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో వున్న అధికార, ప్రతిపక్ష పార్టీలు వెంటనే ప్రత్యేక హోదా కోసం పోరాటంలోకి రావాలన్నారు. సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి గంగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కష్ణమోహన్, సీపీఐ జిల్లా కార్యదర్శి సింగరకొండ, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు రాము, జి.రామన్న, ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు రాజేంద్ర, లెనిన్‌బాబు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కె.ప్రసన్నకుమార్, ఎస్ఎఫ్ఐ గుంటూరు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కిరణ్, బాలాజీ, పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు భాస్కర్, ఎం.శివారెడ్డి, పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు గనిరాజు మాట్లాడారు. కార్యక్రమంలో ఎఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎమ్.సుబ్బారావు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వై.కష్ణకాంత్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎమ్.బాలాజీ, ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి వలి, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నాసర్‌జీ, ఎస్ఎఫ్ఐ నాయకులు విఘ్నేష్, సుధీర్, రామకష్ణ పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి

ప్రజా వేదిక రాష్ట్ర కార్యదర్శి గుమ్మడి ఏసురత్నం

ప్రజాశక్తి- చీరాల

అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరు కృషి చేయాలని ప్రజా వేదిక రాష్ట్ర కార్యదర్శి గుమ్మడి ఏసురత్నం తెలిపారు. చీరాల మండలం గవినివారిపాలెం అంబేద్కర్ నగర్ లో ప్రజావేదిక ,సంఘమిత్ర సేవా సొసైటీ,విమోచన సంక్షేమ యువజన సంఘం ఆధ్వర్యంలో దళితులు చట్టాలపై ఆదివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసురత్నం మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి ఇన్నేళ్లయిన అధికారం నేటికీ ఆధిపత్య వర్గాలలోనే ఉందన్నారు. నేటి యువతరమైన చట్టాలపై అవగాహన కలిగి అంబేద్కర్ ఆశయ సాధన కోసం కషి చేయాలన్నారు. సమస్యలపై పోరాడేతత్వం, రాజీపడనితత్వం చట్టాలపై అవగాహన కలిగినప్పుడే జాతిప్రయోజనాల కోసం పోరాడగలమని తెలిపారు. ప్రతి ఒక్కరూ సమాజ బాగు కోసం తమ వంతు కషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో

మాట్లాడుతున్న గుమ్మడి ఏసురత్నం

పులిపాటి రవి, సంఘమిత్ర సేవా సొసైటీ అధ్యక్షుడు గుమ్మడి సూర్య ప్రకాష్, వసంతారావు, సాంబశివరావు, దాసు, విమోచన యువజన సంక్షేమ సంఘం సభ్యులు దోనెపూడి పెద్ద ఆదాము,మెరిగ శ్యాంసన్, ,మెరిగ ఏసుదాసు, దోనెపూడి చిన్న ఆదాము, దోనెపూడి ఏసురత్నం,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

సామాజిక సేవలు అభినందనీయం : ఆమంచి

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

సామాజిక సేవే లక్ష్యంగా తమ సొంత నిధులతో అనాధలకు ఆపన్నహస్తం అందిస్తున్న దిశా ఫౌండేషన్ అధ్యక్షురాలు జక్కిరెడ్డి సుబ్బాయమ్మ సేవలు అభినందనీయమని వైసిపి పర్చూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే ఆమంచి కష్ణ మోహన్ తెలిపారు. మార్టూరు అమ్మ ఆశ్రమం ద్వారా రెండు నెలల పాటు ఉచితంగా కుట్టు శిక్షణ పూర్తిచేసుకున్న 20 మంది మహిళలకు పర్చూరు మార్కెట్ యార్డులో ఆమంచి చేతుల మీదుగా ఆదివారం సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా అమ్మ ఆశ్రమం ద్వారా వద్దులకు ఆశ్రయం కల్పిస్తున్న గుంటుపల్లి చందును అభినందించారు. అనంతరం మార్టూరు రాంనగర్‌కు చెందిన నిరుపేద మహిళ బొల్లాపల్లి త్రివేణికి ఎమ్మెల్సీ పోతుల సునీత

సర్టిఫికెట్లు అందజేస్తున్న ఆమంచి, ఎమ్మెల్సీ సునీత

చేతుల మీదుగా కుట్టుమిషన్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సినీనటి జయశీల,గడ్డం మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు

తీరం వద్ద పెద్ద సంఖ్యలో చేరిన జనం

పాకల తీరంలో అన్నాచెల్లెళ్లు గల్లంతు

(మొదటిపేజీ తరువాయి)

ఇక్కడే నివాసముంటున్నారు. మసీదులో నమాజు చేస్తూ ఉంటారు. ఆదివారం నాడు ఉత్తరప్రదేశ్ నుంచి బంధువులు రావడంతో హమీద్ సిద్ధక్ కుమారుడు అబ్దుల్ హమీద్ సిద్ధి(15) కుమార్తె (14) బంధువులతో కలిసి సరదాగా సముద్ర తీరానికి వెళ్లారు సిద్ధి 9వ తరగతి చదువుతుండగా అమల్ ఎనిమిదో తరగతి చదువుతోంది. ఇద్దరూ కలిసి బంధువులతో సముద్రానికి వెళ్లి సరదాగా మునుగుతుండగా.. ఒక్కసారిగా వచ్చిన అలలకు ఇద్దరూ గల్లంతయ్యారు. గమనించిన మెరైన్ పోలీసులు, స్థానిక మత్స్యకారులు అమల్‌ని బయటకు తీసుకొచ్చారు. అనంతరం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో కిమ్స్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ ప్రస్తుతం అమల్ పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు చెప్తున్నారు. అహ్మద్ సిద్ధి మాత్రం సముద్రంలో గల్లంతయ్యారు. అతని కోసం మత్స్యకారులతో పాటు మెరైన్ పోలీసులు తీవ్రంగా గాలింపు చర్యలు చేపట్టారు. కుటుంబసభ్యులతో పాటు శింగరాయకొండ పకీరుపాలేనికి చెందిన ముస్లిం పెద్దలు మొత్తం తీరం వద్దకు వచ్చారు. సిద్ధి తండ్రి హమీద్ సిద్ధిక్‌ను ఓదార్చడం ఎవరితరమూ కాలేదు. మెరైన్ సీఐ ఆర్ఎస్.కిషోర్‌కుమార్, శింగరాయకొండ ఎస్సై ఫిరోజా ఫాతిమా మధ్యాహ్నం నుంచి సముద్రం ఒడ్డునే ఉండి గాలింపు చర్యలకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు.

ఒక్కడే కుమారుడు..

సిద్ధిక్‌కు మొత్తం ఐదుగురు సంతానం కాగా వారిలో ఒక కుమారుడు సిద్ధి, మిగతా నలుగురూ కుమార్తెలు. ఎప్పుడూ అందరితో సరదాగా ఉండే ఈ యువకుడు స్థానిక గీతం స్కూల్లో 9వ తరగతి చదువుతున్నాడు. జనవరి 26వ తేదీన పరుగు పందెంలో సిద్ధి నెంబర్ వన్ గా నిలబడ్డాడని మంచి అవార్డు కూడా దక్కిందని సిద్ధికి చదువు చెప్పిన ఉపాధ్యాయులు బోరున విలపించారు.

మృతదేహాల కోసం ఎదురు చూస్తున్న బంధువులు

ప్రశ్నా ప్రత్రాలను ఆవిష్కరిస్తున్న కళాశాల సెక్రటరీ

విద్యార్థులకు ప్రతిభా పరీక్షలు

ప్రజాశక్తి - నగరం

స్థానిక శ్రీ వెలగపూడి రామకష్ణ కళాశాలలో 10వ తరగతి విద్యార్థులకు ఆదివారం ప్రతిభా పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షకు మొత్తం 700 మంది విద్యార్థులు హాజరయినట్లు నిర్వాహకులు,కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికష్ణ తెలిపారు.తొలుత కళాశాల సెక్రెటరీ, కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చియ్య చౌదరి ప్రశ్న పత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో సబ్జెక్టుపట్టును వెలికి తీసేందుకు ఈ పరీక్షలు దోహద పడతాయని తెలిపారు. ప్రిన్సిపల్ హరికష్ణ మాట్లాడుతూ ప్రతిభా పరీక్షలు విద్యార్థుల సజనాత్మకతను పెంపొందిస్తాయని తెలిపారు. వారం రోజుల్లో విజేతలను ప్రకటిస్తామని తెలిపారు. విజేతలకు ప్రథమ బహుమతిగా రూ.5 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.3వేలు, తృతీయ బహుమతిగా రూ.2 వేలు అందజేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా వారికి కళాశాలలో ఫీజు రాయితీ ఇవ్వనున్నట్లు తెలిపారు. మరో 20మందికి కన్సలేషన్ బహుమతులు అందిస్తామని తెలిపారు.

వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే స్వామి

వధూవరులకు ఆశీర్వాదం

ప్రజాశక్తి-జరుగుమల్లి

మండల పరిధిలోని చిరికూరపాడు గ్రామంలో నంబూరి రోశయ్య యనవడు సాయిచంద్ శృతి వివాహ వేడుకలు జరిగాయి. అందులో భాగంగా సత్యన్నారాయణ స్వామి వ్రతం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొండపి ఎమ్మెల్యే డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పాల్గొని నూతన వధూవరులు సాయిచంద్,శృతిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గుండపనేని వెంకటేశ్వర్లు, కొమ్మాలపాటి ప్రవీణ్, గొర్రెపాటి చినమాధవ, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



వధూవరులను ఆశీర్వదిస్తున్న మాజీ మంత్రి ఆనంద్‌బాబు

వివాహ వేడుకల్లో ఆనంద్‌బాబు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

వేమూరు,అమతలూరు మండలాల్లో మాజీమంత్రి ,టిడిపి పొలిటీబ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు ఆదివారం పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. వేమూరు మండలం చదలవాడ గ్రామంలో టిడిపి నాయకులు బొల్లిముంత సత్యనారాయణ కుమారుడి వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం అమతలూరు మండలం ఇంటూరు గ్రామంలో టిడిపి నాయకుడు బెజ్జం ఆదాం కుమార్తె వివాహ రిసేపషన్ లో పాల్గొన్నారు.ఆయా కార్యక్రమాల్లో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో బాలుడు మృతి

- తండ్రే కారణమని తల్లి ఆరోపణ
- మృతదేహంతో పోలీస్ స్టేషన్‌కు..

హాస్పిటల్‌కు వెళ్లాలని చెప్పిన పోలీసులు

ప్రజాశక్తి- అద్దంకి

ఓ బాలుడు అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. ఈ ఘటన అద్దంకి పట్టణంలోని గరటయ్య కాలనీలో ఆదివారం చోటు చేసుకుంది.. మూడేళ్ల బాలుడు హేమంత్‌ను కన్న తండ్రి శ్రీనాథ్ చంపాడని బంధువులు ఆరోపిస్తున్నారు. బాలుడు మతదేహంతో తల్లి, బంధువులు కలిసి అద్దంకి పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేసేందుకు వెళ్లారు. అయితే పోలీసులు కేసు నమోదు చేసేందుకు నిరాకరించారు.

బాలుడి మృతదేహంతో పోలీసుస్టేషన్‌కు వెళ్లిన తల్లి

ప్రభుత్వ వైద్యశాలకు బాలుడు మతదేహాన్ని తీసుకెళ్లి సూచించారు. దీంతో బాలుడు మతదేహాన్ని వైద్యశాలకు తీసుకెళ్లారు. ఈ విషయం గురించి తెలుసుకున్న అద్దంకి

మృతిచెందిన బాలుడు

బాలుడు తండ్రి శ్రీనాథ్

సిఐ రాజమోహన్ రంగంలోకి దిగి విచారణ చేపట్టారు. బాలుడు తల్లి మాత్రం తన బిడ్డ మతికి భర్త శ్రీనాథ్ కారణమని ఆరోపిస్తుంది. కన్న బిడ్డను ఎవరైనా చంపుతారా అని శ్రీనాథ్ మాట్లాడుతున్నాడు. పోలీసుల విచారణలో వాస్తవాలు వెలుగులోకి రానున్నాయి.

ఆలయంలో హుండీ చోరీ

ప్రజాశక్తి - ఒంగోలు క్రైం

ఒంగోలు మంగమూరు రోడ్డులోని అభయాంజనేయస్వామి దేవస్థానంలోని హుండీని గుర్తుతెలియని వ్యక్తులు ఆదివారం అపహరించారు. తాలుకా పోలీసుల కథనం ప్రకారం... ఆంజనేయ స్వామి దేవస్థానంలో రోజు మాదిరిగానే పూజారి పూజలు ముగించుకుని గుడికి తాళం వేసి ఇంటికి వెళ్లారు. అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు హుండీని అపహరించారు. హుండీలో సుమారు రూ.10 వేల నగదు ఉండవచ్చునని ప్రజలు బావిస్తున్నారు. ఉదయాన్నే గుడిని శుభ్రం చేసేందుకు వచ్చిన మహిళ తాళం పగులకొట్టి

సిసి కెమెరా పుటేజీలో నిందితుడు

ఉండటాన్ని గుర్తించి గుడి ట్రెజరర్ ఓబులరెడ్డికి సమాచారం అందించింది. ఈ ఘటనపై తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భార్యపై గొడలితో భర్త దాడి

ప్రజాశక్తి-సిఎస్.పురం

కుటుంబ కలహాల నేపథ్యంలో భార్యను భర్త గొడ్డలితో నరికిన ఘటన మండల పరిధిలోని తుంగూడు గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. అందిన సమాచారం మేరకు... తుంగూడు గ్రామానికి చెందిన లక్ష్మీదేవికి బేస్తవారిపేట మండలం పగుళ్ళ గ్రామానికి చెందిన దొర తిమ్మయ్యతో వివాహమైంది. అయితే ఇటీవల భార్యభర్తల మధ్య గొడవలు చోటు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో లక్ష్మిదేవి సంక్రాంతి పండుగ సందర్భంగా తమ పుట్టింటికి వెళ్లింది. తిమ్మయ్య ఆదివారం భార్య వద్దకు వచ్చి గొడపడ్డాడు. అనంతరం గొడ్డలితో ఆమెపై విచక్షణ రహితంగా

గాయపడిన లక్ష్మీదేవి

దాడి చేసిశాడు. లక్ష్మీదేవికి తీవ్ర గాయాలు కావడంతో వైద్యశాలకు తరలించి వైద్యసేవలు అందిస్తున్నారు. ఎస్ఐ అనిల్‌కుమార్ ఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు.

క్రైమ్ కాలమ్

మేకల మందపై దూసుకెళ్లిన లారీ

ఐదు జీవాలు మృతి

ప్రజాశక్తి- సంతమాగులూరు

మేకల మందపై నుంచి లారీ దూసుకెళ్లిన ఘటనలో ఐదు మేకలు మృతిచెందాయి. ఈ ఘటన మండల పరిధిలోని ఏల్చూరు గ్రామ సమీపంలో అద్దంకి, నార్కెట్ పల్లి రహదారిపై ఆదివారం చోటు చేసుకుంది. హైదరాబాదు నుంచి సిమెంట్ లోడుతో ఒంగోలు వైపు వెలుతున్న లారీ మేకల మందపై నుంచి దూసుకుపోవటంతో ఐదు మేకలు అక్కడికక్కడే మతి చెందాయి. మృతిచెందిన మేకల విలువ రూ. 60 వేలు ఉంటుందని ఏల్చూరు గ్రామానికి చెందిన మేకల

ప్రమాదంలో మృతిచెందిన మేకలు

యజమాని నక్కా వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు. సిమెంట్ లారీ అతివేగంగా వెళుతున్నందున ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు.

మహిళకు తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-ముండ్లమూరు

కూలీల ఆటోను టాటా ఎసి వాహనం ఢీకొట్టడంతో ఓ మహిళకు తీవ్ర గాలయ్యాయి. ఈ ఘటన మండల పరిధిలోని ఉల్లగల్లులో ఆదివారం చోటు చేసుకుంది. అందిన సమాచారం మేరకు... మండల పరిధిలోని కెల్లంపల్లి గ్రామానికి చెందిన ఆటో కూలీలు మిరప కాయల కోతకు పాపిరెడ్డిపాలెం వెళ్తున్నారు. ఉల్లగల్లు వాగు సమీపంలోకి వచ్చేసరికి అద్దంకి నుండి దర్శి వైపు వెళ్తున్న టాటా ఎసి వాహనం ఆటోను ఢీకొట్టింది. దీంతె కెల్లంపల్లి గ్రామానికి చెందిన సుశీలకు తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రురాలిని 108 వాహనంలో దర్శి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ఒంగోలు తరలించారు.

గాయపడిన సుశీల

నరాల బలహీనతను ముందుగానే గుర్తించాలి

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

నరాల బలహీనతను తొలిలోనే గుర్తించి వైద్యం చేయించుకుంటే మంచిదని గుంటూరుకు చెందిన ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ రాయిని మురళి తెలిపారు. ఇంకొల్లు రోటరీ గంగ భవనం ఆవరణలో గ్రామీణ వైద్యులకు ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మెదడు,

గ్రామీణ వైద్యులకు సిర్టిఫికెట్లు అందజేస్తున్న దృశ్యం

నరములు, పక్షవాతం మొదలగు వ్యాధులకు సబంధించిన లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల వివరించారు. స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ సత్య మాట్లాడుతూ యుక్త వయస్సు నుంచి బాలికల్లో వచ్చే మార్పులను ఎప్పటి కప్పుడు గుర్తించాలన్నారు. చిన్న సమస్య ఏదైని వెంటనే వైద్యం చేయించుకోవాలన్నారు. 45 సంవత్సరాలు నిండిన మహిళలు తప్పని సరిగా కేన్సర్ గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. ది ఇంకొల్లు మండల మెడికల్ హెల్త్ ఫస్ట్ ఎయిడర్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు రావినూతల శ్రీనివాసరావు మాట్లాడుతూ సొసైటీ ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు నూతన విద్యా విధానాన్ని నేర్చుకుంటూ ప్రజలకు సేవలందిస్తున్నామన్నారు. అనంతరం శిక్షణ పొందిన గ్రామీణ వైద్యులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, బాషా, పాల్గొన్నారు.

మంటలను ఆర్పుతున్న అగిమాపక కేంద్రం సిబ్బంది

పొగాకు బ్యారెన్ దగ్ధం

ప్రజాశక్తి-మేదరమెట్ల

ప్రమాద వశాత్తు చోటు చేసుకున్న అగ్ని ప్రమాదంలో ఓ పొగాకు బ్యారెన్ దగ్ధమైంది. ఈ ఘటన మేదరమెట్ల గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన ఓవూరి సురేష్ బాబుకు సంబంధించిన బ్యారెన్ దగ్ధమైంది. దీంతో రూ.నాలుగు లక్షల మేర నష్టం వాటిల్లినట్లు బాధితుడు తెలిపాడు. అగ్ని ప్రమాదం గురించి సమాచారం అందుకున్న అగ్నిమాపక కేంద్రం సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అందుపు చేశారు. అప్పటికే బ్యారెన్‌లోని పొగాకు మొత్తం కాలిబూడిదైంది.

మతిస్థిమితం లేని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-త్రిపురాంతరం

మండలంలోని గొల్లపల్లి గ్రామం వద్ద ఉనన సమ్మర్ స్టోరేజ్ సమీపంలో మతిస్థిమితం లేని వ్యక్తి మతదేహం లభ్యమైంది. అందిన సమాచారం మేరకు... త్రిపురాంతకం మండలం దీపల్లి గ్రామానికి చెందిన రాజారపు అచ్చయ్య అనే వ్యక్తికి మతి స్థిమితం లేదు. ఈ క్రమంలో ఆయన మృతిచెంది ఉన్నాడు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

ప్రజాశక్తి -బల్లికురవ

రోడ్డు దాటుతున్న వ్యక్తిని గుర్తుతెలియని వాహనం ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తి దుర్మరణం చెందాడు. ఈ ఘటన అద్దంకి నార్కెట్‌పల్లి రహదారిపై ఆదివారం చోటు చేసుకుంది. ఎస్ఐ యు.వేమన కథనం ప్రకారం... ప్రకారం మండల పరిధిలోని సుజాతనగర్ కాలనీ కి చెందిన మాచిపోగు దేవ సహాయం(52) ఉదయం 7 గంటల ప్రాంతంలో పొలం పనుల నిమిత్తం రోడ్డు దాటుతున్నాడు. అదే సమయంలో గుర్తుతెలియని వాహనం ఢీకొంది. దీంతో ఆయన అక్కడిక్కడే మృతిచెందాడు. స్థానిక పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికిభార్య ఇద్దరు కుమారులు ఉన్నారు.

మృతి చెందిన దేవ సహాయం

మృతిచెందిన రమణయ్య

మద్యం దుకాణం వద్ద వ్యక్తి మృతి

ప్రజాశక్తి- కొమరోలు

కొమరోలు మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లే రదారిలోని మద్యం దుకాణం వద్ద ఓ వ్యక్తి మృదేహాన్ని స్థానికులు ఆదివారం గుర్తించించారు. మృతుడు కొమరోలు మండలం సూర్య వారి పల్లె పంచాయతీ పరిధిలోని మొట్టుపల్లె గ్రామానికి చెందిన కంభాల రమణయ్య (48)గా గుర్తించారు. మృతుడి భార్య పద్మావతి బంధువుల ఇంటికి వెళ్లి వస్తూ మార్గ మధ్యంలో గుండె నొప్పితో రమణయ్య మృతిచెంది ఉండవచ్చునని చెబుతోంది. మృతుడికి భార్య పద్మావతి, కుమార్తె కళ్యాణి, కుమారుడు ఆంజనేయులు ఉన్నారు.

చెత్త సరే.. సంపద ఏదీ..!

- నిరుపయోగం వర్మీ కంపోస్టు తొట్లు

- పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి -భట్టిప్రోలు

గ్రామాలు,పట్టణాల్లో వెలువడే చెత్త చెదారం రహదారులు వెంట వేయకుండా షెడ్ల నిర్మాణం చేసి తద్వారా తడి చెత్త,పొడి చెత్త విడివిడిగా ఏర్పాటు చేసి పంచాయతీలకు అదనపు ఆదాయం సమకూర్చుకొనేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు వెచ్చించి షెడ్ల

ఖాళీగా ఉన్న వర్మీకంపోస్టు తొట్లు

నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు.గత ప్రభుత్వ పాలనలోనే ప్రారంభమైన వీటి నిర్మాణం కొన్ని గ్రామాలలో పూర్తిచేసుకున్న మరి కొన్ని గ్రామాలలో నిర్మాణాలు నిలిచిపోయాయి.భట్టిప్రోలు మండలంలో 15 గ్రామ పంచాయతీల లో 10 పంచాయతీలలో నిర్మాణాలు పూర్తయ్యాయి.ఐలవరం,పల్లెకొన గ్రామాలలో బేసిమెంట్ స్థాయిలోనే నిలిచిపోయాయి. మరో మూడు పంచాయతీలలో స్థలాలు అందుబాటులో లేవు.నిర్మాణాలు పూర్తిచేసుకున్న షెడ్లలో కూడా ఎక్కడా ఎరువులు తయారు చేసిన దాఖలాలు లేవు.అక్కడక్కడ పారిశుధ్య కార్మికులు సేకరించిన పొడి చెత్త కింద ప్లాస్టిక్ డబ్బాలు,సీసాలు ను మాత్రం విక్రయిస్తుంటారు.తడి చెత్త కింద కూరగాయల మార్కెట్ లో లభించే కూరగాయలు,ఆకులు ఇతర చెత్త ను తడి చెత్త తో వర్మీకంపోస్టు ను తయారు చేస్తుంటారు. అయితే ఏ ఒక్క షెడ్ లోకూ వర్మీకంపోస్టు ఎరువు తయారుచేసిన దాఖలాలు లేవు.భట్టిప్రోలులో మాత్రం గతంలో తయారు చేసిన ఎరువును కొద్దిమొత్తం లో అమ్మకాలు చేపట్టారు.ప్రస్తుతం ఇక్కడ కూడా ఎలాంటి ఎరువు తయారు కావడంలేదు.గతంలో చేసి ఎరువును మాత్రం ఖాళీగా ఉన్న తొట్టెలలో మరోమారు వేసి దానినే

చెత్తనుంచి సంపద తయారీ కేంద్రం

ఉన్నతాధికారులు పరిశీలనకు వచ్చినప్పుడు చూపిస్తున్నట్లు తెలిసింది.ప్రభుత్వం షెడ్ల నిర్మాణం,వాటి వినియోగం పై అరా తీసినప్పుడుమాత్రమే మండల స్థాయి అధికారులు పరిశీలన చేపడుతూ ఉంటారు.మండల స్థాయిలో వీటి నిర్వహణ,పని తీరును పర్యవేక్షించాల్సిన ఎంపిడిఒ ప్రత్యేక అధికారులు వచ్చినప్పుడు తప్ప మిగతా సమయంలో పట్టిపట్టనట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీని కారణంగా పలు గ్రామాలలో షెడ్లు ఉన్నా రహదారుల వెంటే చెత్త,చెదారం వేయక తప్పడంలేదు.

పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

ఉచిత కంటి వైద్యశిబిరం

ప్రజాశక్తి -మార్టూరు రూరల్

ఏలూరి చారిటబుల్ ట్రస్ట్, నోవా అగ్రి గ్రూప్స్ ఆధ్వర్యంలో శంకర్ కంటి ఆసుపత్రి, అంధత్వ నివారణ సంస్థ సౌజన్యంతో మండల పరిధిలోని వలపర్ల గ్రామంలో ఆదివారం ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. తొలుత స్వర్గీయ నందమూరి తారక రామారావు, స్వర్గీయ ఏలూరి నాగేశ్వరరావు చిత్రపటాలకు టిడిపి నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. వలపర్ల చుట్టుప్రక్కల గ్రామాల నుంచి మొత్తం 650 మంది హాజరుకాగా, 350 మందిని కంటి వైద్య శస్త్ర చికిత్సకు వైద్యులు రిఫర్ చేశారు. వైద్యశిబిరానికి హాజరైన వారికి బీపీ, రక్త పరీక్షలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ శిబిరంలో డాక్టర్ అనీషా డాక్టర్ మమతలు కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో టిడిపి నాయకులు కామేపల్లి హరిబాబు, నిర్వాహకులు ఫుల్లెల అజయ్‌బాబు మాట్లాడుతూ పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆధ్వర్యంలో గత 15 ఏళ్ళుగా ఏలూరి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. లక్ష మందికి ఉచిత కంటి ఆపరేషన్లు చేయించడం లక్ష్యంగా నిరంతరం కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పేదలకు సేవ చేసేందుకు రాజకీయాలకతీతంగా ఎమ్మెల్యే ఏలూరి ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరాలు, మోకాళ్ళ ఆపరేషన్లు, మెగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్యవంతమైన సమాజం కోసం ఎమ్మెల్యే ఏలూరి రాజకీయాలకు అతీతంగా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బషీర్, జంజనం సుబ్బారావు, బూరగ వీరయ్య, కంభంపాటి హనుమంతరావు,గుంటి వెంకటేశ్వర్లు, గౌస్, మార్టూరు పట్టణ అధ్యక్షుడు కామినేని జనార్ధన్,శానంపూడి చిరంజీవి, మిన్నె కంటి రవి పాల్గొన్నారు.

స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోన రఘుపతి

పేదల సంక్షేమమే ధ్యేయం

ఎమ్మెల్యే కోన రఘుపతి

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

పేదల సమక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి తెలిపారు. మండల పరిధిలోని కంకటపాలెం గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామ సచివాలయ సిబ్బందితో కలిసి గడప గడపకూ తిరిగారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివద్ధి , సంక్షేమం కోసం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పలు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకొని దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

యువత మంచి మార్గంలో నడవాలి : ఎస్ఐ

ప్రజాశక్తి-చీరాల

ప్రస్తుత సమాజంలో యువత మత్తు, మాదకద్రవ్యాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి జీవితంలో అభివద్ధి చెందాలని ఈపురిపాలెం ఎస్ఐ జనార్ధన్ తెలిపారు. హ్యూమన్ రైట్స్ (యూహెచ్ఆర్‌పిసి) ఆధ్వర్యంలో మండల పరిధిలోని కావూరివారి పాలెంలో గ్రామ రక్షణ మన బాధ్యత నినాదంతో గ్రామ ప్రజలకు చట్టాలపై అవగాహన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు అవ్వారు తారక రామారావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్ఐ జనార్ధన్ మాట్లాడారు. హక్కులు ఎలా రక్షించుకోవాలి,వ్యసనాలకు యువత దూరంగా ఉండాలి, అతివేగంగా వాహనాలు నడపటం, ఆన్ లైన్

మాట్లాడుతున్న ఎస్ఐ జనార్ధన్

మోసాలకు దూరంగా ఉండటం, వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రజలను సమస్యలను అడిగి వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఎస్ఐను హ్యూమన్ రైట్స్ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ అవ్వారు లక్ష్మి ,వైస్ ప్రెసిడెంట్ కొమ్మనబోయిన సుబ్బారావు, యూత్ ప్రెసిడెంట్ అక్కల బాల సుబ్రమణ్యం,పద్మ, గ్రామ పెద్దలు దరబడి సురేష్, మార్కేస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

బ్యాంకు బాధితుల నిరసన

ప్రజాశక్తి-వేటపాలెం

కోఆపరేటివ్ బ్యాంకులో నిధుల గోల్‌మాల్ వ్యవహారం వెలుగు చూసి ఏడాదిన్నర అయినా ఇంతవరకూ ఎలాంటి చర్యలూ లేవని బాధితులు వాపోతున్నారు. బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ చెన్నకేశవస్వామి దేవస్థానం నుంచి పట్టణ పురవీధుల్లో ఆదివారం నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బాధితులకు సత్వరమే న్యాయం చేయాలన్నారు. ఎ1 ముద్దాయి శ్రీరాం శ్రీనివాసరావు బెయిల్‌ను రద్దుచేయాలన్నారు. పాలకవర్గం ఆస్తులకు బహిరంగ వేలం నిర్వహించాలని నినాదాలు ఇచ్చారు. ప్రజల సొమ్ముకాజేసి డైరెక్టర్లు పశ్చాతాపం లేకుండా రోడ్లపై తిరుగుతున్నారని దుయ్యబట్టారు. అనంతరం చెన్నకేశవస్వామి దేవస్థానంలో బాధిలతు సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి వంద మంది బాధితులు హాజరైయ్యారు.ఇప్పటికే 15మంది బాధితులు మనోవేదనతో,మందుల కొనుగోలుకు డబ్బులు లేక ప్రాణాలు

ర్యాలీ నిర్వహిస్తున్న బాధితులు

కోల్పోయారని సంఘం సెక్రటరీ జాగా బత్తుని రమేష్‌కుమార్ తెలిపారు. ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని తమ డబ్బులు ఇప్పించాలని డిమాండ్ చేశారు.రూ. 25 కోట్లు రూపాయల గోల్‌మాల్ వ్యవహారం వెలుగు చూసి ఏడాదిన్నర గడిచినా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టిపట్టనట్లు వ్యవహారించడంపై వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధి కారులు, పజాప్రతినిధులు జోక్యం చేసుకొని బాధితులకు న్యాయం చేయాని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పి. సుధాకర్‌రెడ్డి, కె.శివరామకృష్ణ, జాగాబత్తుని రమేష్, వీరాంజనేయులు, రమణారెడ్డి, కృష్ణబాబు శిఖాకొల్లి ప్రకాష్ పాల్గొన్నారు.

రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

చేతి వృత్తిదారుల సంఘం జిల్లా సమన్వయ కమిటీ పిలుపు

ప్రజాశక్తి- కొమరోలు

విజయవాడలో సోమవారం నిర్వహిస్తున్న చేతి వృత్తిదారుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని చేతి వృత్తిదారుల సంఘం జిల్లా సమన్వయ కమిటీ పిలుపు నిచ్చింది. కొమరోలు మండలం సూర్యవారిపల్లె పంచాయతీలోని మెట్టుపల్లిలో చేతి వృత్తిదారుల రాష్ట్ర సదస్సుకు సంబంధించిన కరపత్రాన్ని ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి తోట తిరుపతిరావు మాట్లాడుతూ చేతి వత్తిదారులకు రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయించిన నిధులు వత్తిదారుల అభివద్ధికి, సంక్షేమానికి ఖర్చు చేయాలన్నారు. సబ్సిడీలతో కూడిన రుణాలు ఇవాలన్నారు. కేంద్ర రాష్ట్ర



కపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రభుత్వాలు వత్తిదారులను వత్తుల నుంచి దూరం చేస్తూ వత్తి వ్యతిరేకమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్పోరేట్ శక్తులను ప్రోత్సహిస్తున్నాయని విమర్శించారు. సరళీకరణ విధానాల వల్ల చేతి వత్తులు ధ్వంసం అవుతున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 56 కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి వాటికి ఒక పైసా కూడా వాటికి కేటాయించలేదని తెలిపారు. బీసీ సబ్ ప్లాన్‌కు రూ.35 వేల కోట్లు కేటాయించి ఆ నిధులు ఇతర రంగాలకు మళ్ళించి ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. వత్తిదారుల ప్రయోజనాలు సంరక్షించి, వారి అభివద్ధికి చర్యలు చేపట్టాలని కోరుతూ నిర్వహిస్తున్న రాష్ట్ర సదస్సులో జిల్లాలోని అన్ని ప్రాంతాలకు వివిధ రకాల వత్తిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో వత్తి సంఘాల నాయకులు బొడ్డు రామరాజు, ఎర్దేశి పాండు, ఎర్దేశి వెంకటేశ్వర్లు, గంగాదేవి వెంకటేశ్వర్లు, సల్ల గొలుసుల రామయ్య, చల్ల గొలుసుల బాల గురవయ్య పాల్గొన్నారు.

శాస్త్రీయ వైద్యం అందించాలి

- కర్నూలు ప్రజావైద్యశాఖ వ్యవస్థాపకులు డాక్టర్ బ్రహ్మారెడ్డి
- లక్ష్మీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సందర్శన

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ఆసుపత్రులకు వచ్చే రోగులకు శాస్త్రీయ వైద్యం అందించాల్సిన బాధ్యత ప్రతి డాక్టర్‌పై ఉందని కర్నూలు ప్రజావైద్యశాల వ్యవస్థాపకులు, జేవీవీ జాతీయ నాయకులు డాక్టర్ బ్రహ్మారెడ్డి సూచించారు. ఆదివారం మధ్యాహ్నం ఆయన రిమ్స్ ఎదురుగా ఉన్న లక్ష్మీ సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ బ్రహ్మారెడ్డికి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ అబ్బూరి రవీంద్రబాబు, లక్ష్మీనారాయణ స్వాగతం పలికారు. ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఆధునిక వైద్యపరికరాలు, ఆపరేషన్ థియేటర్లు, ల్యాబ్‌లు, ఐసీయులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 90 శాతం రోగాలకు ఎటువంటి వైద్యులు గానీ, మందులు గానీ అవసరం లేకుండానే తగ్గిపోతాయన్నారు. కేవలం 10 శాతం రోగాలకే మందులు, వైద్యం అవసరం ఉంటుందన్నారు. వారికి శాస్త్రీయ పద్ధతిలో వైద్యం చేస్తే ప్రజలకు న్యాయం చేసినట్లవుతుందన్నారు. అంతేకాకుండా అవసరం లేకుండా పరీక్షలు చేయడంతో ప్రజలకు వైద్యం ఖర్చు పెరుగుతోందన్నారు. కరోనా రోగులను పరిశీలిస్తే 40 శాతం మందికి వ్యాధిసోకినా లక్షణాలే లేవన్నారు. మరో 40 శాతం మందికి లక్షణాలున్నా ఇంటి వద్దనే తగ్గిపోయిందన్నారు. వైద్యంతో పనిలేకుండా 80 శాతం మందికి కరోనా సోకినా తగ్గిపోలేదా? అని అన్నారు. మరో 15 శాతం మందికి ఆసుపత్రులకు వెళ్లగా తగ్గిందన్నారు. కేవలం 5 శాతం మందికే బాగా ఇబ్బందికరంగా మారిందన్నారు. కరోనా వచ్చినప్పుడు కొందరు భయంతోనే ఆసుపత్రులకు వెళ్లారన్నారు. అలాంటి వారి నుంచి వైద్యులు భారీగానే వసూలు చేశారని గుర్తు చేశారు. వ్యాధులపై అవగాహన పెరగడంతో పాటు ఏ చిన్న సమస్య వచ్చినా ఇప్పుడు ఆసుపత్రులకు పరుగులు తీస్తున్నారన్నారు. కొందరు వైద్యులు అవసరం లేకున్నా పరీక్షలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏదేమైనా శాస్త్రీయవైద్యం అందించాలన్నారు. ప్రజలకు వైద్యం పట్ల జ్ఞానాన్ని కూడా అందించాల్సిన బాధ్యత డాక్టర్లదేనన్నారు. ఇలాంటి చోట్ల భారీ వ్యయంతో ట్రామా ఆసుపత్రిని పెట్టడం అభినందనీయమన్నారు. డాక్టర్ రవీంద్రబాబు మాట్లాడుతూ ఆధునిక సౌకర్యాలతో ఇక్కడ ట్రామా వైద్యకేంద్రం ఏర్పాటు చేశామన్నారు. ఇతర పట్టణాలకు పోకుండానే అన్ని ఆధునిక పరికరాలు, సౌకర్యాలతో అత్యవసర వైద్యం అందించేందుకు లక్ష్మీ సూపర్‌స్పెషాలిటీ వైద్యశాలలో ఏర్పాట్లు చేశామన్నారు. తక్కువ ఖర్చుతోనే పేదలకు వైద్యం అందించేందుకు శక్తివంచన లేకుండా పని చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో లక్ష్మీ ఆసుపత్రి నిర్వాహకులు అబ్బూరి లక్ష్మీనారాయణ, పట్టణాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ల సుబ్బారావు, సిటిజన్ ఫోరం అధ్యక్షుడు కొల్లా మధు, స్నేహ ప్లైవుడ్ అధినేత బత్తుల ముసలారెడ్డి, ప్రజాశక్తి మేనేజర్ ఎమ్మెల్వీ ప్రసాదరావు, రహంతుల్లా, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష్మీ సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్‌లో స్కానింగ్ కేంద్రాన్ని సందర్శిస్తున్న బ్రహ్మారెడ్డి

హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ అబ్బూరి రవీంద్రబాబు, లక్ష్మీనారాయణతో డాక్టర్ బ్రహ్మారెడ్డి

వరికూటి అశోక్‌బాబుతో మాట్లాడుతున్న స్థానిక వైసిపి నేతలు

'గడపగడపకూ..' కార్యక్రమం అడ్డగింత

- సర్పంచ్ లేకుండా క్యార్యక్రమం ఏమిటని ప్రశ్నించిన స్థానికులు
- పార్టీని నమ్ముకొని ఉన్న వాళ్లను పిలవకుండా ఎలా చేస్తారని ప్రశ్నించిన వైసిపి నేతలు

ప్రజాశక్తి-కొండపి

మండలంలోని నేతివారిపాలెంలో వైసిపి కొండపి ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు చేపట్టిన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని స్థానిక వైసిపి నేతలు అడ్డుకున్నారు. ఆదివారం నాడు కొండపి మండలంలో నేతివారిపాలెంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. సర్పంచ్ దేపూరి ప్రసన్నకు గానీ, గ్రామానికి చెందిన వైసిపి నాయకులను గానీ ఈ కార్యక్రమానికి పిలవకపోవడంతో గ్రామంలో సీనియర్ నాయకులు ఇన్‌ఛార్జి అశోక్‌బాబు వద్దకు వచ్చి.. కార్యక్రమాన్ని అడ్డుకున్నారు. వైసిపి ఆవిర్భవించినప్పటి నుంచి పార్టీలో ఉంటూ.. పార్టీని కనిపెట్టుకొని పోతున్నామని.. ఆస్తులను అమ్ముకొని పార్టీ కోసం పనిచేస్తున్న వారిని ఎందుకు గుర్తించటం లేదని ప్రశ్నించారు. సర్పంచ్ ఎన్నికలలో భారీ మెజార్టీతో గెలిపొందించిన గ్రామ నాయకుడు దివి శ్రీనివాసులు, సర్పంచ్ దేపూరి ప్రసన్న లేకుండా తిరగడం ఏమిటని ప్రశ్నించారు. గ్రామంలో సమస్యలను అడుగుతారని చెప్పి పంచాయతీ కార్యదర్శిని సెలవుపై పంపించడం మంచి పద్ధతి కాదన్నారు. మీరు ఇన్‌చార్జిగా వచ్చినప్పటి నుంచి గ్రామంలో ఎటువంటి అభివృద్ధీ జరగలేదన్నారు. ఎన్నిసార్లు పంచాయతీ కార్యదర్శికి మెరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదన్నారు.

తెగుళ్లు వచ్చి..దిగుబడులు తగ్గి..

- రేటు ఉన్నప్పటికీ పెట్టుబడులు కూడా రాని వైనం
- నష్టాల బాటలో మిర్చి రైతులు

ప్రజాశక్తి-దరిశి

ఈ ఏడాది సాగరు ఆయకట్టు పరిధిలో సాగరు నీరు పుష్కలంగా వచ్చినప్పటికి వరి నాటితే నష్టం వస్తుందని కొంతమంది రైతులు మిరపతోటలు వేశారు. గత ఏడాది రూ. 10 నుంచి 14 వేలు ఉన్న కౌలు ఈ ఏడాది రూ. 4 నుంచి 6 వేలుకు కౌలుకు తీసుకున్నారు. కొంతమంది రైతులు మిరప తోటలు, పత్తి, బొప్పాయి తోటలు వేశారు. మండలంలోని తూర్పుచౌటపాలెం, జమ్ముకులదిన్నె రోడ్డులో ఎక్కువ భాగం రైతులు మిర్చి తోటలు వేశారు. అయితే ఈ ఏడాది రూ. 18 వేల నుండి 20 వేలు మిరప రేటు పలుకుతున్నప్పటికి ఇటీవల కురిసిన వర్షాలకు ఎక్కువ కోతలకు తెగుళ్ల వచ్చి దిగుబడులు బాగా తగ్గాయని రైతులు పేరం ప్రభుదాస్‌రెడ్డి, పేరం క్రిష్ణారెడ్డిలు తెలిపారు. మండలంలోని తూర్పు చౌటపాలెంలో దాదాపుగా 300 ఎకరాల వరకు మిరప తోటలు వేశారు. ఎకరానికి రూ. లక్ష నుండి రూ. 1,25,000 వరకు ఖర్చు పెట్టినట్లు పేరం ప్రభుదాసురెడ్డి తెలిపారు. తనకున్న 2 ఎకరాలతోపాటు మరో 2 ఎకరాలు కౌలుకు తీసుకుని మొత్తం 4 ఎకరాలు మిరప తోట వేసినట్లు ఆయన తెలిపారు. ఇప్పటికి 2 కోతలు కోసినప్పటికి తెగులు వల్ల ఎక్కువ భాగం తెల్ల మిరపకాయలు దిగుబడులు వచ్చినట్లు తెలిపారు. అయితే తెల్లమిరపకాయలు క్వింటా రూ. 5 వేలు నుండి 6 వేలు మాత్రమే అమ్ముకునే పరిస్థితి ఉందన్నారు. ఎరువులు, పురుగుమందులు రేట్లు పెరగడంతో ఎక్కువ పెట్టుబడులు పెట్టాల్సి వచ్చిందని వారు తెలిపారు. కూలి రేట్లు కూడా పెరిగాయని దానితో ఖర్చులు, పెట్టుబడులు బాగా పెరిగాయని, తెగులు వచ్చి తెల్ల మిరపకాయలు పండటం వలన దిగుబడులు తగ్గాయని వారు తెలిపారు. ఎకరానికి 30 నుండి 40 క్వింటాళ్లు రావలసిన మిరప పంట 15 నుండి 20 క్వింటాళ్ళు మాత్రమే వచ్చే అవకాశాలున్నట్లు వారు తెలిపారు. అందులో తెల్ల మిరపకాయలలో ఎర్ర మిరపకాయలు ఏరుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎకరానికి 10 క్వింటాళ్లు తెల్ల మిరపకాయలు, 5 క్వింటాళ్లు ఎర్ర మిరపకాయలు దిగుబడులు వచ్చినట్లు వారు తెలిపారు. మొత్తంగా ఖర్చు చూసుకుంటే ఎకరానికి రూ. 1,50,000లు పెట్టుబడులు అవుతాయని, తెగులు వలన నష్టం వచ్చే అవకాశం ఉన్నట్లు వారు తెలిపారు. ఈ ఏడాది వేసిన వరి పంటకు బాగా దిగుబడులు వచ్చాయని, రేట్లు బాగా ఉన్నాయని, మిర్చి పంట వేసి నష్టపోయామని వారు తెలిపారు. ప్రభుత్వం కూడా నష్టపరిహారం ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

ఏపుగా పెరిగిన మిరప తోట

తెల్ల మిరపకాయలు ఏరుతున్న కూలీలు

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి-కొత్తపట్నం

స్థానిక బొమ్మిశెట్టి సీతమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1980-81 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఆదివారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ప్రధానోపాధ్యాయుడు సుబ్బారావు పాల్గొని మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు ఈ పాఠశాలలో చదివి 40 ఏళ్లు అవుతున్నా.. గత స్మృతులను గుర్తుంచుకొని పాఠశాలలో సమ్మేళనం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా వివిధ వృత్తులలో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలలో, వివిధ వృత్తులలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తమ గత స్మృతులను నెమరువేసుకున్నారు. తమ వయస్సును మరిచి నృత్యాలు చేశారు. పాటలు పాడారు. తాము చదువుకున్న పాఠశాలలో కలియతిరిగి తమ అనుబంధాలను స్మరించుకున్నారు. తమ కుటుంబ నేపథ్యాలను, కష్టసుఖాలను పంచుకున్నారు. పూర్వ విద్యార్థులలో ఆర్థికంగా, ఆరోగ్యపరంగా ఇబ్బందులలో ఉన్న మిత్రులకు సహాయసహకారాలను అందించాలని తీర్మానించారు. ఇటీవల ఉత్తమ సబ్‌రిజిస్ట్రార్‌గా అవార్డు అందుకున్న పూర్వ విద్యార్థి మెడబలిమి మురళిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు సూరిశెట్టి సుబ్బారావు, మహిళా పూర్వ విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. పూర్వ విద్యార్థులకు పూర్వ విద్యార్థి జిల్లా పరీక్షల సహాయ కమిషనర్ కోడూరి శివకుమార్ జ్ఞాపికలు అందించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎస్‌కె శిలార్, కె.ధనలక్ష్మి, పి.రాఘవులు, కొణికి శ్రీనివాసరావు, గోనుగుంట బాలబ్రహ్మం, ఎం.మురళి, మూబిడి సుబ్బారావు, అనసూయ, టి.రాధిక, సువర్చల, రాధ, పి.నరసింహారావు, ఆళ్ల శ్రీనివాసరెడ్డి, సుశీల, కోట వెంకటేశ్వరరావు, వందనం, సుధాకర్, సద్గుణరావు, రమేష్, కృష్ణమూర్తి, కృపారావు, పోకూరి సుబ్బారావు, గోపి, జెట్టి వెంకటేశ్వర్లు, యు పద్మ, బొమ్మిశెట్టి శ్రీను, రఘు పాల్గొన్నారు.

నృత్యం చేస్తున్న పూర్వ విద్యార్థులు

రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

చేతి వృత్తిదారుల జిల్లా సమన్వయ కమిటీ పిలుపు

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

చేతి వృత్తిదారుల సమస్యలపై సోమవారం విజయవాడలో జరగనున్న రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని చేతి వత్తిదారుల జిల్లా సమన్వయ కమిటీ పిలుపునిచ్చింది. ఆదివారం స్థానిక పశుసంవర్ధశాక ఉప సంచాలకుల కార్యాలయ ఆవరణలో రాష్ట్ర సదస్సుకు సంబంధించిన కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి తోట తిరుపతిరావు మాట్లాడుతూ చేతివత్తిదారులకు రాష్ట్ర బడ్జెట్లో కేటాయించిన నిధులు వత్తిదారుల అభివద్ధికి, సంక్షేమానికి ఖర్చు చేయాలని, సబ్సిడీలతో కూడిన రుణాలు ఇవ్వాలని, విజయవాడలో జరుగుతున్న రాష్ట్ర సదస్సుని జయప్రదం చేయాలని కోరారు. సరళీకరణ విధానాల వల్ల చేతివత్తులు ధ్వంసం అవుతున్నాయని చెప్పారు, రాష్ట్ర ప్రభుత్వం 56 బీసీ కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ఒక పైసా కూడా వాటికి కేటాయించకుండా జీతభత్యాలకు ఖర్చు పెట్టడం దారుణమన్నారు. బీసీ సబ్ ప్లాన్‌కు 35 వేల కోట్లు కేటాయించి ఆ నిధులు ఇతర రంగాలకు మళ్లించి ఖర్చు చేస్తున్నారని.. అందువల్ల వృత్తిదారుల ప్రయోజనాలు సంరక్షించి, వారి అభివద్ధికి చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. రాష్ట్ర సదస్సులో జిల్లాలోని అన్ని ప్రాంతాల నుంచి అన్ని రకాల వత్తిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొని రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో వత్తి సంఘాల నాయకులు గుమ్మా బాల నాగయ్య, నక్క గంగరాజు, మర్రి వెంకటేశ్వర్లు, గోసు చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

మాట్లాడుతున్న నీలం నాగేంద్రరావు

సర్పంచ్ గురవయ్యను అరెస్టు చేయాలి

దళిత నేత నీలం నాగేంద్రరావు డిమాండ్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కనిగిరి తహశీల్దార్‌ను చెప్పుతో కొడతానన్న వైసిపి సర్పంచి కాసుల గురవయ్యను అరెస్టు చేయించే విషయంలో కలెక్టర్, ఎస్పీలు ఎందుకు స్పందించడం లేదని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్ర రావు ప్రశ్నించారు. స్థానిక సమితి కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో నాగేంద్రరావు మాట్లాడుతూ కనిగిరి తహశీల్దార్ పుల్లారావు గిరిజనుడు కావటంతో కలెక్టర్, ఎస్పీలు వివక్ష చూపుతున్నారని, రెవిన్యూ అసోసియేషన్ నుంచి ఓదార్పు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనిగిరి పుల్లారావుకు జరిగిన అవమానంపై జిల్లా కలెక్టర్, ఎస్పీ, దర్శి డిఎస్పి, రెవెన్యూ అసోసియేషన్ల నిర్లక్ష్యాన్ని చూస్తుంటే ఆవేదన కలుగుతుందన్నారు. గిరిజన తహశీల్దారుకు జరిగిన అవమానంపై కేసు నమోదై 30 రోజులు దాటుతున్నా ఏమాత్రం స్పందించని కలెక్టర్ దినేష్ కుమార్ బిసి కులానికి చెందిన ఎస్‌సి కార్పొరేషన్ ఈడీ టిఎస్ విశ్వనాధ్ పై ఎస్సీ కార్పొరేషన్ డ్రైవర్ కొమ్ము గోపాలరావు ఇచ్చిన ఫిర్యాదును ఫాల్స్ చేయాలని డిఎస్‌పిని తన ఛాంబర్‌కు పిలిపించుకొని మాట్లాడారన్నారు. కాసుల గురవయ్య తిడితే, తహసిల్దార్ పుల్లారావు ఫిర్యాదు చేయలేదని, విఆర్‌ఓ మౌలాలి చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయటంతో తహశీల్దార్‌ను తిట్టిన నిందితుడు గురవయ్యను అరెస్టు చేయవచ్చో, లేదో ఆలోచిస్తున్నామని పోలీసులు చెప్పటం హాస్యాస్పదంగా ఉందన్నారు. తహశీల్దార్‌ను తిట్టిన కేసులో 41 నోటీసు తీసుకోవటానికి కూడా నిందితుడు కాసుల గురవయ్య నామోషీ ఫీలై, హైకోర్టులో స్క్వాష్ పిటిషన్ వేసినా, నిందితుడిని అరెస్టు చేయకుండా పోలీసులు చోద్యం చూస్తున్నారన్నారు. కాసుల గురవయ్యను అరెస్టు చేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని నాగేంద్ర హెచ్చరించారు. సమావేశంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య, దళిత నాయకులు తానికొండ ఆనంద్ పాల్గొన్నారు.

జేసీబీతో పిచ్చి చెట్లు తొలగిస్తున్న దృశ్యం

స్వచ్ఛీకరణ పనులకు శ్రీకారం

ప్రజాశక్తి-టంగుటూరు

స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో స్వచ్ఛీకరణ పనులకు వైసిపి కొండపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు శ్రీకారం చుట్టారు. గత కొద్దిరోజుల క్రితం పాఠశాల విద్యార్థినులకు ట్యాబ్‌ల పంపిణీ కోసం పాఠశాలకు వచ్చిన అశోక్‌బాబు ఆవరణ మొత్తం అపరిశుభ్రంగా ఉండటాన్ని గమనించారు. అత్యంత విశాలమైన క్రీడామైదానం ప్రస్తుతం ఆక్రమణలకు గురవుతున్నట్లు వైసీపీ సీనియర్ నాయకులు బీనీడి ఉదయకుమార్ అశోక్‌బాబు దష్టికి తెచ్చారు. స్పందించిన అశోక్‌బాబు వెంటనే తన సొంత నిధులతో జేసీబీని పిలిపించి పాఠశాల చుట్టూ ఉన్న చెట్లను తొలగింపజేశారు. నాయకులు బీనీడి ఉదయ్ కుమార్, పుట్టా వెంకట్రావు, చిడిపోతు వెంకటేశ్వర్లు తదితరులు పాఠశాలలో అభివద్ధి పనులను దగ్గరుండి పర్యవేక్షించారు.

ఐదు ఎకరాలున్నా..

అన్నం పెట్టేవారు లేరు..

- రోడ్డున పడ్డ మాతృమూర్తి - గుప్పెడు మెతుకుల కోసం అగచాట్లు

ప్రజాశక్తి-పిసిపల్లి

ఆకలితో ఓ మాతృమూర్తి రోడ్డున పడింది. ఐదెకరాల పొలం ఉన్నా గుప్పెడు అన్నం పెట్టేవారు లేక అల్లాడుతోంది. మండలంలోని కోదండరామాపురం దళిత కాలనీకి చెందిన పోండ్ల ఎరుకలమ్మకు నలుగురు సంతానం. భర్త గతంలోనే చనిపోయారు. కళ్లు కనిపించవు. తన పేరు మీద ఉన్న ఐదెకరాల పొలం పట్టాలను బెంగుళూరులో ఉన్న చిన్న కుమారుడు తీసుకెళ్లాడు. చిన్న కుమారుడు పట్టా తీసుకుపోయాడని మరో కుమారుడు గత పది రోజులుగా అన్నం పెట్టడం లేదు. ఆకలికి తట్టుకోలేక కాలనీ ఆనుకొని ఉన్న మేరిమాత విగ్రహం వద్దకు చేరింది. రాత్రి చలి అయినా తాను తినే పల్లెం, చెంబు, దుప్పట్లు, బట్టలతో అక్కడకు చేరింది. పది రోజుల నుండి అక్కడే ఉంటోంది. పింఛన్ వస్తే పట్టా కాగితం కోసం చిన్నకుమారుడి వద్దకు పోతానని చెబుతోంది.

మేరిమాత విగ్రహం వద్ద ఉన్న వృద్ధురాలు

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న మహిళా సంరక్షణ కార్యదర్శులు

విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-గిద్దలూరు

పట్టణంలోని స్థానిక విజయ కోఆఫ్ జూనియర్ కళాశాలలో వార్డు సచివాలయ మహిళా సంరక్షణ కార్యదర్శుల ఆధ్వర్యంలో ఆదివారం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో భాగంగా రోడ్డు ప్రమాదాలు, రోడ్డు భద్రత, నివారణ చర్యలపై అవగాహన, ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్‌లపై అవగాహన, దిశా, ఫోక్సో చట్టాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో వార్డు మహిళా సంరక్షణ కార్యదర్శులు మౌనిక, రాధ, తేజస్విని, కళాశాల కరస్పాండెంట్ ఓ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ విక్టర్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నియోజకవర్గ అధ్యక్షులు

మేలో భారీ బహిరంగ సభ

- హాజరుకానున్న అఖిలేష్ యాదవ్

- అఖిల భారత యాదవ మహాసభ

ప్రజాశక్తి-పొదిలి

అఖిలభారత యాదవ మహాసభ శతాబ్ధి ఉత్సవాల్లో భాగంగా మేలో ప్రకాశం జిల్లాలో భారీ బహిరంగసభ నిర్వహిస్తామని, ఈ సభకు సమాజ్‌వాదీ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ హాజరుకానున్నారని యాదవ మహాసభ రాష్ట్ర నాయకులు మందగిరి వెంకటేష్‌యాదవ్ అన్నారు. ఆదివారం సాయంత్రం పొదిలి పట్టణంలోని దరిశి రోడ్డులో మంజునాథ కళ్యాణ మండపంలో అఖిల భారత యాదవ మహాసభ మార్కాపురం నియోజకవర్గ సమావేశంలో ముఖ్యఅతిథిగా మాట్లాడారు. కార్యక్రమానికి నియోజకవర్గ కమిటీ అధ్యక్షులు యేటి ఏడుకొండలు అధ్యక్షత వహించారు. అనంతరం అఖిల భారత యాదవ మహాసభ మండల అధ్యక్షులు వీర్ల శ్రీనివాస్ యాదవ్, యువజన విభాగం అధ్యక్షులు పొల్లా నరసింహ యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు మూరబోయిన బాబురావుయాదవ్, సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, మాజీ సర్పంచ్ వీర్ల శ్రీనివాస్ యాదవ్, నారబోయిన భిక్షాలు యాదవ్ పాల్గొన్నారు.

ప్రజాసమస్యలపై పోరాడే

పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించండి

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిసి కేశవరావు

ప్రజాశక్తి-కనిగిరి

ప్రజాసమస్యలపై పోరాడే పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిసి కేశవరావు కోరా రు. కనిగిరి మండల సిఐటియు కమిటీ సమావేశం స్థానిక సుందరయ్య భవనంలో జరిగింది. ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక, కర్షక, ఉద్యోగ, ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తూ నిరంకుశపాలన సాగిస్తున్నాయని విమర్శించారు. సమస్యలపై ప్రజల పక్షాన శాసనమండలిలో పోరాడి పరిష్కరించేందుకు పిడిఎఫ్ ఎమ్మెల్సీలు కృషి చేస్తారని తెలిపారు. ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థులు బాబురెడ్డి, మీగడ వెంకటేశ్వరరెడ్డిని గెలిపించేందుకు సిఐటియు శ్రేణులు కృషి చేయాలన్నారు.

మాట్లాడుతున్న పిసి కేశవరావు

సమావేశంలో సిఐటియు నాయకులు ఎన్ పద్మ, ఎస్‌కె. ఖాదర్‌వలి, రామసుబ్బులు, శిరీషా, కొండల్‌రావు, ప్రసాద్, నరేంద్ర, రవణమ్మ, వరలక్ష్మి పాల్గొన్నారు.

వాటర్ డిస్పెన్సర్‌ను బహూకరిస్తున్న దృశ్యం

వాటర్ డిస్పెన్సర్ బహూకరణ

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

స్థానిక పంచాయతీరాజ్ వసతిగృహ ఆవరణలో ఉన్న డాక్టర్ వైయస్‌ఆర్ క్రీడా వికాస కేంద్రానికి మార్కాపురం పట్టణానికి చెందిన అన్నా సందీప్ క్రీడాకారుల కోసం వాటర్ డిస్పెన్సర్‌ను ఆదివారం సాయంత్రం బహూకరించారు. ఈ సందర్భంగా అన్నా సందీప్‌ను మార్కాపురం స్పోర్ట్స్ అండ్ యోగా క్లబ్ ప్రెసిడెంట్ వేంకటేశ్వరరెడ్డి షటిల్ ప్లేయర్స్ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మార్కాపురం స్పోర్ట్స్ అండ్ యోగా క్లబ్ వైస్ ప్రెసిడెంట్ షేక్ అమీర్, ఈసీ మెంబర్ మోహన్ రెడ్డి, క్రీడా వికాస కేంద్రం ప్లేయర్స్ పాల్గొన్నారు.

ఎలక్ట్రీషియన్ల సంఘం కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-త్రిపురాంతరం

మండలంలో ఎలక్ట్రీషియన్ల సంఘం కార్యవర్గం ఆదివారం ఎన్నికైంది. సింఘు కిషోర్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. నూతన కమిటీలో యూనియన్ అధ్యక్షుడుగా యస్ కిషోర్, గౌరవ అధ్యక్షులుగా బి. లాజర్, ఉపాధ్యక్షులుగా చిన్ని, శ్రీనివాసాచారి, కార్యదర్శులుగా రాంప్రసాద్, ఖాదర్ భాషా, కోశాధికారిగా బసవాచారి, యలమందలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సంద్భంగా అద్యక్షులు కిషోర్ మాట్లాడుతూ నిరంతరం యూనియన్ అభివృద్ధికి, ఎలక్ట్రీషియన్ల సమస్యల పరిష్కారానికి కషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

హమాలీల కూలి పెంపు పట్ల హర్షం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

పౌర సరఫరాల శాఖ ఎంఎల్ఎస్ పాయింట్లలో పనిచేసే హమాలీలకు క్వింటాలుకు రూ.3 కూలి రేట్లను ప్రభుత్వం పెంచినట్లు సిఐటియు అనుబంధ హమాలీల వర్కర్స్ యూనియన్ యర్రగొండపాలెం డివిజన్ అధ్యక్షుడు కార్తీక్ ఆదివారం హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు జీవో ఆర్టి నెంబరు 3ని ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే అరియర్స్ బకాయిలను కూడా చెల్లించాలని కోరారు.

సచివాలయ భవన నిర్మాణమెప్పుడో..!

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మండల కేంద్రమైన భట్టిప్రోలులో గత మూడేళ్లుగా రెండో సచివాలయ భవన నిర్మాణం ప్రజలను ఉరిస్తూనే ఉంది. ఇప్పటి వరకూ అధికారులు స్థలం కోసం గాలించారు. ఎట్టకేలకు వితలేశ్వర కాలనీలోని కమ్యూనిటీ స్థలాన్ని సచివాలయ భవన నిర్మాణానికి కేటాయించారు. అయినప్పటికీ ఏడాది కాలంగా నిర్మాణ పనులు ప్రారంభం కాలేదు. మండలంలో 11 సచివాలయాలకు గానూ భట్టిప్రోలు- 2 సచివాలయం మినహా అన్ని సచివాలయ భవనాలు పనులు ప్రారంభమై వివిధ దశలలో ఉన్నాయి. ఐలవరం-2 సచివాలయ భవన నిర్మాణ పనులు పూర్తి కావడంతో భవనాన్ని ప్రారంభించి అందులో కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. కొన్ని గామాలలో పనులు పూర్తి చేసుకుని ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి భట్టిప్రోలులో మాత్రం నాయకుల సమన్వయ లోపం కారణంగా భవన నిర్మాణం ప్రశ్నర్ధకంగా మారింది. వైసిపి అధికారం చేపట్టిన తొలిదశలోనే భట్టిప్రోలు-2 సచివాలయంకు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద గల మానేపల్లి

సచివాలయానికి కేటాయించిన స్థలం ఇదే

పోరంబోకు చెరువులో పూడ్చిన స్థలంలో నిర్మించేందుకు ఎమ్మెల్యే మెరుగు నాగార్జున శంకుస్థాపన చేశారు. అనివార్య కారణాల వల్ల పనులు ప్రారంభం కాలేదు. అప్పటి నుంచి రెండేళ్లుగా దాని ఊసే ఎత్తినాథుడే లేడు. ఎట్టకేలకు విటలేశ్వర కాలనీలో నిర్మించేందుకు సిద్ధపడ్డారు.ఈ స్థలం లోతట్టు ప్రాంతం కావటంతో నీరు నిలబడి డిసెంబర్ వరకు పనులు చేపట్టేందుకు అనుకూలించలేదు. ప్రస్తుతం నిర్మాణ పనులు చేపట్టేందుకు స్థలం అనుకూలంగా ఉన్నప్పటికీ నిర్మాణ దారుడు ముందుకు రావడం లేదని తెలుస్తోంది.

సిమెంట్‌గల్లంతు

సచివాలయ భవన నిర్మాణానికి రూ. 70 లక్షల నిధులు మంజూరయ్యాయి. 550 సిమెంట్ బస్తాలు అందజేశారు. ఆ సింమెంట్‌ను జడ్‌పిటిసి మరో ప్రాంతంలో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణాన్నికి వినియోగించినట్లు తెలిసింది. ప్రభుత్వం సచివాలయ నిర్మాణానికి రాయితీ పై బస్తా సిమెంట్ రూ.240 చొప్పున అందజేసింది. 350 బస్తాలు అన్యాక్రాంతం కావటం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

అద్దెభవనాల్లోనే...

భట్టిప్రోలు- 2 సచివాలయం, ఆర్‌బికె, వెల్ నెస్ సెంటర్ భవనాన్ని నిర్మించాల్సి ఉంది. ప్రస్తుతం సచివాలయాన్ని అద్దె భవనంలో నిర్వహిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సచివాలయ, ఆర్‌బికె భవనాలను నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

విద్యార్థులకు ఎంఎంఎస్ పరీక్షలు

ప్రజాశక్తి -బల్లికురవ

రాష్ట్రవ్యాప్తంగా ఎన్‌ఎంఎంఎస్ మోడల్ ప్రవేశపరీక్షను 30 వేల మంది విద్యార్థులు రాసినట్లు స్కూల్ అసిస్టెంట్ రాష్ట్ర కార్యదర్శి పి.నరోత్తం రెడ్డి తెలిపారు. తమ సంఘం ఆధ్వర్యంలో అమెరికాకు చెందిన డాక్టర్ వి.జయచంద్ర బాబు,శ్రీ రెడ్డి విఠల్ సహకారం తో ఆదివారం ఈ మోడల్ పరీక్ష నిర్వహించినట్లు ఆయన తెలిపారు. పరీక్ష పత్రాన్ని రాష్ట్ర పరీక్ష విభాగం డైరెక్టర్ దేవానంద రెడ్డి ఆవిష్కరించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు చింతల సుబ్బారావు, గుంటూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మదన్, చందు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నా పత్రాలను ఆవిష్కరిస్తున్న దేవనాందరెడ్డి

డంపింగ్ యార్డులో అగ్నిప్రమాదం

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి మున్సిపల్ పరిధిలోని మార్కెట్ యార్డ్ ఎదురుగా గల డంపింగ్ యార్డ్‌లో ఆదివారం రాత్రి అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటన లో 20 టన్నుల వరకు చెత్త ఉన్నట్లు సమాచారం. అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందడంతో మంటలు ఆర్పీ వేశారు.

మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

వేటూరికి ఘన నివాళి

ప్రజాశక్తి బాపట్ల రూరల్

తెలుగు చలనచిత్ర గీత రచనలో వేటూరి సుందర రామమూర్తి ఓ కొత్త ప్రభంజనాన్ని సష్టించారని బాపట్ల సాహితీ భారతి అధ్యక్షుడు రావూరి నరసింహ వర్మ తెలిపారు. వేటూరి సుందర రామూర్తి 87 వ వర్ధంతి బాపట్ల సాహితీ భారతి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వేటూరి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నరసింహ వర్మ మాట్లాడుడూ వేటూరి 6,000 పైచిలుకు పాటలు రచించినట్లు తెలిపారు. వేటూరి ఎనిమిది నంది అవార్డులు, ఓ జాతీయ పురస్కారం అందుకున్నట్లు తెలిపారు. శంకరా నాద శరీరాపరా, ఈ దుర్యోధన దుశ్శాసన దుర్వినీతి రాజ్యంలో, పావురానికి పంజరానికి పెళ్లి చేసే ఈపాడు లోకం, కషి ఉంటే మనుషులు ఋషులవుతారు లాంటి అద్భుత గీతాలతో పాటు అమ్మ నీ కమ్మని దెబ్బ, ఆకు చాటు పింద తడిచే, ఆరేసుకోబోయి పారేసుకున్నాను వంటి శంగార గీతాలు కూడా వేటూరి రచించినట్లు తెలిపారు. ఆయన కలానికి ఇరువైపులా పదునుందన్నారు. ప్రజాకవి వైద్య విద్వాన్ డాక్టర్ ఎస్.శ్రీనివాస్ మాట్లాడుతూ వేటూరి సుందర మూర్తి అతి తక్కువ సమయంలోనే పాటలు రచించేవారని తెలిపారు. ఆయన రచించిన రాలిపోయే పువ్వా నీకు రాగాలెందుకే అనే పాటకు జాతీయ అవార్డు లభించినట్లు తెలిపారు. ఆయన సినిమాలలో రాకముందు జర్నలిస్టుగా బాధ్యతలు నిర్వర్తించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆదం షఫీ, మద్రి మాల్యాద్రి రావు, ఎన్.కష్ణ , ఎం. జాకబ్, కస్తూరి శ్రీనివాసరావు, బొడ్డుపల్లి శ్రీరావ ంచంద్రమూర్తి ,పువ్వాడ వెంకటేశ్వర్లు, రెంటాల మురళి, రాధాకష్ణమూర్తి, అవ్వారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వేటూరి చిత్రటానికి నాయకుల నివాళి

రథయాత్ర వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - చీరాల

స్థానిక గడియాం స్థంభం సెంటర్ లోని బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు మాన్యశ్రీ కాన్షీరాం విగ్రహం వద్ద ఆపార్టీ నాయకులు గొర్రెపాటి రవి, దుడ్డు, భాస్కరరావు, కుంచాల పుల్లయ్య, షేక్ జిలాని రథయాత్ర గోడపత్రికను సబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆదివారం నిర్వహించారు. బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడు బక్క పరంజ్యోతి చేపట్టిన రథయాత్రను జయప్రదం చేయాలని కోరుతూ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పాడేరు నుంచి ప్రారంభమైన బహుజనుల రథయాత్ర ఫిబ్రవరి 7న బాపట్ల జిల్లాలో ప్రవేశిస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎస్‌సి,ఎస్‌టి. బీసీ,మైనారిటీలకు సంబధించిన పథకాలకు కోత పెట్టి ఆనిధులను అమ్మఒడి, చేయూత పథకాలకు జమ చేస్తున్నట్లు తెలిపారు.

వాల్ పోస్టర్ ఆవిష్కరణలో పాల్గొన్న నాయకులు

వాకింగ్ ట్రాక్ పనులను పరిశీలిస్తున్న నాయకులు

వాకింగ్ ట్రాక్ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-పర్చూరు

మండల పరిధిలోని నాగులపాలెం చెరువు కట్టపై రోటరీక్లబ్ మరియు ఆర్‌సిసి నాగులపాలెం సంయుక్తంగా వాకర్స్‌కు ఉపయోగపడే విధంగా కిలో మీటర్ పొడవునా వాకింగ్ ట్రాక్ పనులను ఆదివారం ప్రారంభించారు. ఈసందర్భంగా క్లబ్ అధ్యక్షుడు నాగభైరు శ్రీనివాసరావు మాట్లాడుతూ ట్రాఫిక్ సమస్యలేని నడక దారి వాకర్స్‌కు ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పంబి సదానందరెడ్డి, సభ్యులు తేళ్ళ రమేష్ చంద్ర, కాసా అశోక్, పాబోలు వెంకన్న, ఆర్‌సిసి అధ్యక్షుడు పి.రాఘవయ్య, కొల్లా సుబ్బారావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

650 మందికి వైద్యపరీక్షలు

ప్రజాశక్తి - పంగులూరు

రోగుల ప్రాణాలను వైద్యులు కాపాడుతారని, అందుకే ప్రజలు వైద్యులను దేవుడుతో సమానంగా చూస్తారని, మాజీ ఎమ్మెల్యే బాచిన చెంచు గరటయ్య తెలిపారు. పంగులూరు గ్రామ సచివాలయం సమీపంలోని కళాక్షేత్రంలో గుంటూరు శ్రావణి హాస్పిటల్స్ వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని బాచిన చెంచుగరటయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక యుగంలో 30 సంవత్సరాలు దాటిన ప్రతి వ్యక్తి వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఆ వయసులో కూడా ప్రతి వంద మందిలో ఒకరిద్దరికి వ్యాధులు ఉంటున్నాయన్నారు. అనంతరం 304 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వారిలో 40 మందికి మెరుగైన వైద్య పరీక్షలు చేసేందుకు హాస్పిటల్స్‌కు రిఫర్ చేశారు. ఈ శిబిరంలో ఇసిజి, షుగర్ ,బిపి తదితరల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పోసాని శ్రీనివాసరావు (లివర్ ,జీర్ణకోశ వ్యాధుల సంబంధిత నిపుణులు ఎఫ్ఆర్‌సిఎస్), డాక్టర్ అనిల్ కుమార్(గుండె సంబంధిత వ్యాధి నిపుణులు), డాక్టర్ విజయ రామకష్ణారెడ్డి (షుగర్, బిపి, థైరాయిడ్ ,ఆస్తమా, నిపుణులు), జూనియర్ డాక్టర్లు నాగేశ్వరరావు, వినయ్, శ్రావణి హాస్పిటల్ జనరల్ మేనేజర్ మక్బూల్, జడ్‌పిటిసి రాయిని ప్రమీల, మండల అభివద్ధి కమిటీ అధ్యక్షుడు రాయని వెంకట సుబ్బారావు, పంగులూరు గ్రామ సర్పంచి గుడిపూడి నాగేంద్రమ్మ, వైసిపి నాయకులు రామారావు ,ఆర్‌ఎంపి వైద్యులు వెంకట్రావు, రామకష్ణ తదితరులు పాల్గొన్నారు.

సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి- రేపల్లె

మూడున్నర దశాబ్దాల తరువాత ఆ నాటి విద్యార్థులు ఒక్కటయ్యారు. ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఆడారు.. పాడారు.. ఆ నాటి మధుర స్మతులను, జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. కుటుంబసభ్యుల బాగోగులు అడిగి తెలుసుకున్నారు. రేపల్లె ఎబిఆర్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ విద్యార్థుల సమ్మేళనంస్థానిక శ్రీ ఆదర్శ డిగ్రీ కాలేజీలో ప్రిన్సిపల్ షేక్ మొహిద్దిన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పూర్వ విద్యార్థి మొహిద్దీన్, ఖాదర్ బాషా మిత్ర తమ బందం పేర్లు, చిరునామాలు సేకరించారు. మృతి చెందిన ఇద్దరు విద్యార్థుకు శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం డ్యాన్స్ ఆట పాటలతో సరదాగా గడిపారు. కష్ట సుఖాల్లో ఉన్న మిత్రులున ఆపద వేళ ఆదుకునేందుకు సహాయ నిధిని సమకూర్చాలని నిర్ణయించారు. చదువుకున్న రోజుల్లో జ్ఞాపకాలు నెమరేసుకుంటూ ఉబ్బి తబ్బిబయ్యారు. ప్రస్తుత మంత్రులుగా పనిచేస్తున్న అంబటి రాంబాబు, మెరుగు నాగార్జున తెనాలి. మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్న జస్వంత్ ఎబిఆర్ కాలేజీలో చదివినట్లు గుర్తు చేసుకున్నారు.

హ్యాండ్‌బాల్ పోటీలలో పాల్గొన్న క్రీడాకారులు

కొనసాగుతున్న హ్యాండ్‌బాల్ పోటీలు

ప్రజాశక్తి-దొనకొండ

స్థానిక జడ్‌పీ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలు రెండోరోజైన ఆదివారం కూడా కొనసాగాయి. మైదానంలో వేసిన మూడు కోర్టుల్లో ఆదివారం పలు జట్లు తలపడ్డాయి. 3వ రోజు సోమవారం ఫైనల్స్ నిర్వహించి విజేతలను ప్రకటించనున్నట్లు పీడీ నరసింహారావు తెలిపారు. 13 జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులకు అవసరమైన అన్ని వసతులు ఏర్పాటు చేసినట్లు హెచ్ఎం రామాంజనేయులు తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలు ఘనంగా నిర్వహించడానికి సహకరించిన దాతలను ఉపాధ్యాయులు శాలువాలతో ఘనంగా సత్కరించి.. జ్ఞాపికలు అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ, హెచ్ఎం రామాంజనేయులు, పీడీ నరసింహారావు పాల్గొన్నారు.

దాతలను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

యుపిఐ పేమెంట్స్‌లో మోసాలు

- ఫోన్ లేదా యూపీఐ పిన్ అడుగుతున్నారంటే మోసం చేస్తున్నారని గ్రహించాలి
- బాపట్ల ఎస్పీ వకుల్‌జిందాల్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

తెలియని వ్యక్తులు మీ దుకాణాలు, షాపుల వద్ద వస్తువులు కొనుగోలు చేసి నగదు చెల్లిస్తామని, ఎవరైనా మీ ఫోన్ లేదా మీ యూపీఐ పిన్ అడుగుతున్నారంటే మోసం చేస్తున్నారని గ్రహించాలని బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఒక ప్రకటనలో తెలిపారు. మీరు డబ్బులు స్వీకరించాలనుకుంటే పిన్ ఎంటర్ చేయాల్సిన అవసరం లేదన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు. చాలావరకు యూపీఐ మోసాలు యూజర్లు అప్రమత్తంగా లేకపోవడం వల్లే జరుగుతుంటాయని, ఒకసారి డబ్బులు పోయిన తర్వాత తిరిగి పొందడం అంత సులువు కాదన్నారు. టెక్నాలజీ పెరిగిపోయిన తర్వాత మనీ ట్రాన్స్‌ఫర్ చేయడం, పేమెంట్స్ చేయడం చాలా సులువైపోయిందన్నారు. స్మార్ట్‌ఫోన్‌లో యాప్స్ ఉపయోగించి సులువుగా లావాదేవీలు చేసేస్తున్నారు. లక్షల రూపాయల ట్రాన్సాక్షన్స్ కూడా క్షణాల్లో జరిగిపోతున్నాయన్నారు. ఎవరైనా తెలియని వ్యక్తులు మీ దుకాణాలు, షాపుల వద్ద వస్తువులు కొనుగోలు చేసి ఫోన్ పే, గూగుల్ పే ద్వారా నగదు చెల్లిస్తామని మీ మొబైల్ ఫోన్ తీసుకొని మీ ఫోన్ నుండి ముందుగా 1 రూపాయిని సెండ్ చేసుకొని తర్వాత యూపీఐలో మనీ రిక్వెస్ట్ పంపి మీ అకౌంటులో ఉన్న డబ్బు మొత్తం దొంగిలిస్తారని పేర్కొన్నారు. కావున ఎట్టి పరిస్థితులలోను మీ ఫోన్ ఇతరులకు ఇవ్వడం గానీ, ఓటిపి చెప్పడం గానీ చేయకూడదని తెలిపారు. అలాగే గుర్తు తెలియని వ్యక్తుల నుంచి వచ్చే లింక్స్ ఎట్టి పరిస్థితుల్లో క్లిక్ చేయకూడదని, ఇలాంటి లింక్స్‌తోనే మోసాలు ఎక్కువగా జరుగుతుంటాయన్నారు. యూపీఐ పేమెంట్స్ విషయంలో మోసానికి గురైతే వెంటనే సంబంధిత బ్యాంక్, మీ దగ్గరలో ఉన్న పోలీస్‌స్టేషన్‌కి వెళ్ళి ఫిర్యాదు చేయాలని, లేదా సైబర్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు కాల్ చెయ్యాలని ఎస్‌పి తెలిపారు.

ఎంపిక కార్యక్రమంలో జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

సచివాలయ కన్వీనర్ల ఎంపిక

ప్రజాశక్తి-చీమకుర్తి

గ్రామ సచివాలయ కన్వీనర్ల ఎంపిక కార్యక్రమం స్థానిక బూచేపల్లి కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎమ్మెల్యే టిజెఆర్ సుధాకరబాబు, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డిలు పాల్గొని.. సారథుల ఎంపికపై కసరత్తు చేశారు. కార్యక్రమంలో మండల జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు, వైసిపి కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, మంచా హరికృష్ణ, జి.ఓబులరెడ్డి, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

'ఉపాధి' పథకాన్ని ఉపయోగించుకోవాలి

డ్వామా పీడీ శంకర్‌నాయక్

ప్రజాశక్తి -బాపట్ల జిల్లా

పేదలు, దళితులు ఎక్కువగా ఉన్న జిల్లా కాబట్టి వలస కూలీలను నివారించటం కోసం జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ఉపయోగించుకోవాలని, ఎక్కడన్నా అధికారులు పని కల్పించకపోయినా, బిల్లులు ఇవ్వకపోతే చర్యలు తీసుకుంటామని డ్వామా పీడీ శంకర్‌నాయక్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం సంయుక్తంగా సామాజిక పోరాటాలు, భూ పోరాటాలు, జాతీయ నాయకుల స్ఫూర్తితో పోరాడాలన్న నినాదంతో ముద్రించిన 2023 క్యాలెండర్‌ను జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం జిల్లా పిడి శంకర్ నాయక్ మరియు సంఘ నాయకులు కలిసి ఆదివారం కలెక్టరేట్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిడి శంకర్ నాయక్ మాట్లాడుతూ జాతీయ స్వాతంత్రోద్యమ నాయకుల చిత్రపటాలతో క్యాలెండర్ ముద్రించటం మంచి పరిణామం అన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి టి కష్ణమోహన్, కెవిపిఎస్ జిల్లా నాయకులు కె శరత్ మాట్లాడుతూ పోరాటాల ఫలితంగా వచ్చిన జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నారన్నారు. కూలీలకు కనీస వేతనం రావటం లేదని ఫలితంగా పేదలు, దళితులు నష్టపోతున్నారని, ఉపాధి హామీ చట్టంని పటిష్టంగా అమలయ్యే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే దళిత గిరిజనులకు ఉపయోగపడుతున్న ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని శాశ్వతంగా అమలు చేయాలని, నిధులు కేటాయించి దళిత ,గిరిజన వాడల అభివద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తోడ్పడాలని కోరారు. ఈ మధ్యకాలంలో రాష్ట్ర ప్రభుత్వం శ్మశానస్థలాలు లేని దళితవాడలకు కేటాయిస్తామని ఇచ్చిన సర్క్యులర్ ప్రకారం శ్మశానస్థలాలు కేటాయించాలని కోరారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణలో నాయకులు పి మనోజ్ కుమార్, కె వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

యాదవుల అభివృద్ధికి ప్రణాళిక సిద్ధం

ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

బీసీల్లో యాదవులను అతిపెద్ద క్యాస్ట్‌గా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిందని, అందుకు మన జాతి అభివృద్ధికి ఒక ప్రణాళిక సిద్ధమవుతుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు తెలిపారు. స్థానిక టీటీడీ కళ్యాణ మండపం నందు ఆదివారం సాయంత్రం అఖిల భారత యాదవ మహా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక సామాజికవర్గానికి చెందిన సంఘాలన్నీ ఐక్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చన్నారు. కీర్తిశేషులు వైయస్ రాజశేఖర్ రెడ్డి తనను రాజకీయాల్లోకి తీసుకొని వచ్చి జడ్పీ చైర్మన్ చేశారని గుర్తు చేశారు. ఆయన తనయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి తన క్యాబినెట్లో మంత్రి పదవి ఇచ్చి యాదవులను సుముచిత స్థానం కల్పించడం జరిగిందన్నారు. యాదవ జాతిలో తాను పుట్టినందుకు గర్వపడుతున్నానని, జాతి తలదించుకునే పని మాత్రం ఎప్పటికీ చేయనని స్పష్టం చేశారు. యాదవ జాతి ఒక్కటే ఓట్లు వేస్తే గెలవలేదని, మిగిలిన సామాజిక వర్గాల ప్రజలు మద్దతు కూడా లభించడం వల్లనే విజయం సాధించానని తెలిపారు. తుది శ్వాస వరకు అందరివాడిగానే ఉంటానన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలో యాదవ భవన్‌ను నిర్మించే విధంగా కషి చేస్తానన్నారు. యాదవులు రాజకీయాల్లో అనుచరులుగా కన్నా సహచరులుగా ఉన్నత శిఖరాలలో ఉండాలన్నారు. గోవులను పాలించి పూజించే జాతి యాదవ జాతి అని అలాంటి యాదవులకే తిరుపతి వెంకటేశ్వరస్వామి ఆలయ తలుపులు తెరిచే అవకాశం ఉండడం ఎంతో విశేషమన్నారు. యాదవులంతా ఐక్యంగా ఉండి అన్ని రంగాల్లో అభివద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. యువగళం పేరుతో నారా చేపట్టిన పాదయాత్ర పెద్ద నాటకమన్నారు. యువగళం మొదలుపెట్టిన రోజే నటి జమున మృతి చెందటం, నందమూరి కుటుంబసభ్యుడైన నందమూరి తారకరత్నకు తీవ్రమైన గుండెనొప్పి వచ్చి చావు బతుకుల మధ్య కొట్టుమిట్లాడుతూ ఆసుపత్రిలో ఉండటం చూస్తుంటే నారా లోకేష్ లెగ్ ఐరన్ లెగ్‌లా కనుబడుతోందని ఎద్దేవా చేశారు. బాబు వస్తే జాబు వస్తుందని చెప్పి తీరా 2014లో అధికారంలో వచ్చిన తర్వాత జాబులను ఊడగొట్టిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. వచ్చే 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి గెలుపు తథ్యమన్నారు. అనంతరం మంత్రి కారుమూరి నాగేశ్వరరావును యాదవుల సంఘం నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు పిన్నిక లక్ష్మీ ప్రసాద్ యాదవ్, సినీనటి కరాటే కళ్యాణి యాదవ్, డాక్టర్ అలా వెంకటేశ్వర్లు, పహిల్వాన్ శ్రీనివాసయాదవ్, గంగరాజు, పోలయ్య, వెంకటరాజు, నాగేశ్వరరావు, చక్రపాణి, డాక్టర్ కేకే రాజు, పిన్నిక శివ యాదవ్, గొర్రెల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతూన్న మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

ప్రభుత్వ తీరుతో అంగన్‌వాడీలకు ఇబ్బందులు

జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదర అన్నపూర్ణ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అంగన్‌వాడీలను ఇబ్బందుల పాలు చేస్తోందని ఎపి అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదర అన్నపూర్ణ విమర్శించారు. స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో అంగన్‌వాడీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా అన్నపూర్ణ మాట్లాడుతూ అంగన్‌వాడీలు ఎన్నో ఆశలతో వైసిపి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడానికి కషి చేశారన్నారు. ముఖ్యమంత్రి పాదయాత్రలో అంగన్‌వాడీలు కలిసిన సందర్భంగా తెలంగాణ కన్నా ఒక్క రూ.1000 అదనంగా వేతనం ఇస్తామని చెప్పి హామీ ఇచ్చారన్నారు. తెలంగాణలో రూ.13,600 ఇస్తున్నారని, ఆ లెక్క ప్రకారం రాష్ట్రంలో రూ.14600 ఇవ్వాలని కానీ రూ.11,500 ఇస్తున్నారన్నారు. రెండు నెలలు పైగా వేతనాలు లేవని, అంగన్‌వాడీలు సంక్రాంతి పండుగను కూడా జరుపుకోలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా తమకు ఫేస్ యాప్ తీసుకొస్తామంటున్నారని, అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా చేసిన తరువాత ఫేస్ యాప్ ఇవ్వాలన్నారు. వెంటనే ఫేస్ యాప్‌ను రద్దు చేయాలని, ఫిబ్రవరి 1 నుంచి యాప్‌ని అంగీకరించమన్నారు. పనికి తగ్గ వేతనం కనీస వేతనం రూ. 26 వేలు, గ్రాట్యూయిట్ ఇవ్వాలన్నారు. అంగన్వాడీలను సచివాలయాలకు అప్పజెప్పరాదని, వారి పర్యవేక్షణకు సూపర్‌వైజర్స్, సిడిపిఓలు ఉన్నారని, కొత్తగా సచివాలయాలకు అప్పజెప్పటం దుర్మార్గమన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలలో కనీస సదుపాయాలు కల్పించాలని, అంగన్‌వాడీలు సమావేశాలు వెళ్ళినప్పటి టిఏ బిల్లులు గత ఆరేళ్ళుగా పెండింగ్‌లో ఉన్నాయన్నారు. వాటిని వెంటనే విడుదల చేయాలని, 8 నెలల నుంచి పెండింగ్‌లో ఉన్న గ్యాస్ పెండింగ్‌లో ఉన్నాయన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల అద్దెలకు 2, 3 రూపాయల వడ్డీలకు తెచ్చి కట్టారని, వీటిని విడుదల చేయాలన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని, పని భారం తగ్గించాలని అన్నపూర్ణ ప్రభుత్వాన్ని కోరారు. జిల్లాలో హెల్పర్స్ కి వర్కర్స్ గా పదోన్నతి అర్హత వారికి ఇవ్వాలని కోర్టు చెప్పినా జిల్లాలో ప్రమోషన్స్ ఇవ్వడం లేదన్నారు. పదోన్నతుల విషయంలో రాజకీయ జోక్యం పనికిరాదని, జీవో ఉన్నా అడ్డుకోవటం ధర్మం కాదన్నారు. అర్హత ఉన్న ప్రతి హెల్పర్ కి వెంటనే ప్రమోషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని పదేపదే అధికారులు దష్టికి తీసుకెళ్లిన ప్రయోజనం లేని పరిస్థితి ఉందన్నారు. వెంటనే వారికి ప్రమోషన్స్ ఇవ్వాలని, వేతనాలు వేయాలని. ఫేస్ యాప్ రద్దు చేయాలని. అంగన్‌వాడీలపై పని భారాన్ని తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కెవి సుబ్బమ్మ, ధనలక్ష్మి, వై సత్యవతి పోలమ్మ, శైలజ పాల్గొన్నారు.